



సూర్య
దినపత్రిక
www.suryaa.com



ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
గురువారం | 28 | నవంబర్ | 2024 | పేజీలు : 19



# వంచనగిరిలో వైభవంగా
# పోచమ్మ బోనాలు

### బోనమెత్తిన మంత్రి కొండా సురేఖ



గీసుగొండ నవంబర్ 27 మేజర్ న్యూస్(సూర్య): కొండా దంపతుల సొంత గ్రామం గీసుగొండ మండలం వంచనగిరి గ్రామంలో పోచమ్మ బోనాలు వైభవంగా నిర్వహించారు. అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మిగతా 7లో..

భద్రకాళి చెరువు పూడికతీత పనులను వేగవంతంగా చేపట్టాలి

హనుమకొండ కలెక్టర్ ప్రావిణ్య



2లో


ప్రతి ఒక్కరూ దీక్షా దివాస్‌లో

## భాగస్వాములు కావాలి

రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు



6లో..






# ఏజెన్సీ లో కలెక్టర్ ఆకస్మిక పర్యటన

**ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యం కొనుగోలు చేయాలి**

**ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు చర్యలు చేపట్టాలి**

**ఏజెన్సీ ప్రాంతాల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా వైద్యం అందించాలి**

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



కొత్తగూడ నవంబర్ 27 (మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులు శుద్ధి చేసిన ధాన్యం కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్అద్వైత్ కుమార్ అన్నారు.బుధవారం రోజున కొత్తగూడ మండలం లోని పోగుల్లపల్లి, ఓటాయి, రేన్యాతండ, సాదిరెడ్డిపల్లి, గంగారం మండలం కోమట్ల గూడెం గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు ఇబ్బందులు కలుగాకుండా కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలని సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు శుద్ధి చేసిన ధాన్యం మ్యాచ్చర్ లేకుండా చూసుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు. అక్కడ పనిచేస్తున్న అగ్రికల్చర్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్ లతో ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యం, రైతుల వివరాల రిజిస్టర్ లను తనిఖీ చేశారు. కొనుగోలు విషయంలో ఎలాంటి అవకతవకులు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. నిబంధనల ప్రకారం మేర తేమ, తాలు,చెత్త లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకురావాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రత్యేక ధ్రుష్టి సారించాలన్నారు. రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకొని మద్దతు ధర పొందాలని కోరారు. ధాన్యం కొనుగోలు పై జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ వహించి నిత్యంపర్యవేక్షించడం జరుగుతుందనికలెక్టర్అన్నారుఅనంతరం కొత్తగూడ మండలంలోని సాదిరెడ్డీ పల్లి, గంగారం మండల ఆశ్రమ పాఠశాల లను, కస్తూరిభా గాంధీబాలికావిద్యాలయాలను తనిఖీ చేసి భోధనా తరగతులను, డైనింగ్ హాలును, కిచెన్ షెడ్, టాయిలెట్ లను పరిశీలించి చుట్టూ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. విద్యార్థుల యొక్క నైపుణ్యతను అడిగి తెలుసుకున్నారు. గంగారం పి.హెచ్.సి ని తనిఖీ చేసి ఆసుపత్రికి వచ్చే పేషెంట్ లకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అత్యవసర మందులను అందుబాటులో ఉంచుకొని ప్రజలకునిత్యంఅందుబాటులో ఉండాలని డాక్టర్ లకు, సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, రమాదేవి, ఎంపీడీవోలు, రవీంద్ర ప్రసాద్, అప్పారావు, ప్రత్యేక అధికారి సురేష్, వ్యవసాయ శాఖ అధికారి, జక్కుల ఉదయ్ కుమార్, రాంబాబు, వైద్యాధికారి, ప్రత్యూష, ఎంఈఓ లు, గుమ్మడి లక్ష్మీనారాయణ, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.





# భద్రకాళి చెరువు పూడికతీత పనులను వేగవంతంగా చేపట్టాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**

హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 27, మేజన్ న్యూస్ సూర్య: భద్రకాళి చెరువు పూడికతీత పనులను వేగవంతంగా చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం భద్రకాళి చెరువులో చేపట్టిన పూడికతీత పనులను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పరిశీలించారు. భద్రకాళి చెరువు పూడికతీత పనులకు సంబంధించిన వివరాలను సాగు నీటి పారుదల శాఖ అధికారులను కలెక్టర్లు అడిగి తెలుసు కున్నారు. పూడికతీత పనులకు సంబంధించి సాగునీటి పారుదల, రెవెన్యూ, కుడా, ఇతర శాఖల అధికారులతో కలెక్టర్ల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ భద్రకాళి చెరువు పూడికతీత పనులకు సంబంధించి సర్వే చేసి దేనికి ఎంత ఖర్చవుతుందనే వాస్తవ అంచనాలను తయారు చేయాలని సాగునీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. పూడిక తీసిన మట్టిని డంపింగ్ చేసేందుకు స్థలాలను గుర్తించాలని ఆర్డీవోలను ఆదేశించారు. చెరువు మట్టి కావాలని దరఖాస్తు చేసుకున్న ప్రజలతో అధికారులు సమావేశం నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా కుడా అధికారులు మూడు లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తీసేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించగా కలెక్టర్ ఆమోదం





తెలిపారు. కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ ఆర్డీవోలు రాథోడ్ రమేష్, సత్యపాల్ రెడ్డి, సాగునీటి పారుదల శాఖ సీఈ అశోక్ కుమార్, ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఈఈ సీతారాం, కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బిఎస్పి నియోజకవర్గ అధ్యక్షులుగా కోగిల అజయ్ కుమార్




ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 27 (మేజర్ న్యూస్): బహుజన సమాజ్ పార్టీ ములుగు నియోజకవర్గ అధ్యక్షులుగా కోగిల అజయ్ కుమార్ ను నియమించారు. ఈ మేరకు బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకన్న, ములుగు జిల్లా అధ్యక్షులు కాడపాక రాజశేఖర్ వర్మ సమక్షంలో అజయ్ కుమార్ కు బాధ్యతల అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో బాధ్యతను అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి బీసీ, ఎస్సీ, ఎస్టీ అన్ని వర్గాల శ్రామిక ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా అజయ్ కుమార్ అన్నారు.

## మృతుల కుటుంబాలకు అల్లం బాలకిషోర్ ఆర్థిక సహాయం



గీసుగొండ నవంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని బొడ్డుచింతలపల్లి గ్రామానికి చెందిన సోయ మల్లయ్య ,ఎలుకుర్తి హవేలీ గ్రామానికి చెందిన భీమగాని సంతోష్,మచ్చాపూర్ గ్రామానికి చెందిన బిల్లా యాకయ్య,పెరుమాండ్ల స్వామి ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా నాయకులు,ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి బాధిత కుటుంబాలకు 5వేల చొప్పున 20వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని పంపగా అల్లం మర్రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు వీరగోని రాజ్ కుమార్ మృతుల కుటుంబాలకు అందచేశారు. కార్యక్రమంలో మాదాసి రాంబాబు,కందికొండ రాజు కుమార్, తుప్పరి ఉదయ్,కూనుమల్ల భాస్కర్,కేదాసి మోహన్, మంద గోపాల్,కేదాసి భాస్కర్, కనుకుంట్ల సాంబయ్య,కొత్తపెల్లి కుమారస్వామి,యండి హుస్సేన్ ,పృథ్వీ రాజ్, స్వామి, మనోహర్,రవి, వీరాస్వామి, రవిందర్, మరేందర్,బుచ్చయ్య, పాల్గొన్నారు.

## బీజేపీతోనే వికసిత్ భారత్
### బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ కాళీ ప్రసాద్ రావ్



గీసుగొండ నవంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య)బీజేపీతో కలిసి వికసిత్ భారత్ నిర్మాణంలో భాగస్వాములు అవ్వాలని పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు అన్నారు. బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని 88 00 00 2024 కి మిస్డ్ కాల్ ఇచ్చి తెలంగాణలో బీజేపీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని మరియపురం గ్రామంలో బీజేపీ క్రియాశిలా సభ్యత్వం నమోదు 2024 కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు.కార్యక్రమంలో గీసుగొండ మండల అధ్యక్షులు నిమగడ్డ జనవిక్రమ్,జిల్లా కార్యదర్శి కూతురు రాజు,మండల జనరల్ సెక్రెటరీ కొంగర రవి,బీజేవైఎం యువమోర్చా ప్రెసిడెంట్ అఖిల్, గాదం రాజేందర్,రాజిరెడ్డి, రాము,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వసతిగృహాల విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

### మెనూ ఖచ్చితంగా పాటించాలి
### కలెక్టర్ రాహుల్ శర్మ
### వసతి గృహం ఆకస్మిక తనిఖీ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి నవంబర్ 27 మేజర్ న్యూస్: వసతి గృహం విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతతో ఉండాలని కచ్చితంగా మెనూ పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్సి, బిసి బాలికల పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను సౌకర్యాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు గీజర్లు ఏర్పాటు చేసి వేడి నీటిని అందించాలని కోరగా కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే, టీ సౌకర్యం కల్పించడంతో పాటు,



పోషకాహారం సరిపడా అందించేలా చూడాలని అధికారులకు సూచించారు. విద్యార్థులు గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉంచాలని కోరగా, అవసరమైన అన్ని పుస్తకాలు త్వరలోనే ఏర్పాటు చేస్తామని, కావాల్సిన పుస్తకాలు వివరాలు జాభితా ఇవ్వాలని కలెక్టర్ విద్యార్థుల సూచించారు. ఎంతమంది విద్యార్థులు ఉన్నారు, ఏమి చదువుతున్నారు వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.ఆహార పదార్థాలు నాణ్యతగా ఉండేలా చూడాలని, బియ్యం, సరుకులు నాణ్యత లేకుంటే తక్షణమే మార్చాలని ఆదేశించారు. నాణ్యత విషయంలో రాజీ పడొద్దని సూచించారు. ఎస్సి హాస్టల్ లో సిసి కెమెరాను పరిశీలించారు. మెనూ పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి శైలజ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రమణా రావు, సహాయ బిసి సంక్షేమ అధికారి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు కేసు పెట్టాడని సీఐ పై ఫిర్యాదు



నర్సంపేట, నవంబర్ 27,సూర్య మేజర్ న్యూస్:అధికార పార్టీ నాయకుల ఆదేశాలతో తప్పుడు కేసులు నమోదు చేసిన పట్టణ సీఐ పై రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ కు ఓ డి సి ఎం ఎస్ ఛైర్మెన్ గుగులోత్ రామస్వామి నాయక్ ఫిర్యాదు చేశారు.పట్టణ సీఐ అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నట్లు, అధికార పార్టీ నాయకుల ఆదేశాలను తన ప్రత్యేక ఎజెండా గా అనుసరిస్తున్నారని,భూ వివాదాలను సృష్టిస్తూ బహిరంగంగా అధికార పార్టీ నాయకులను కలిసి సెటిల్ చేసుకోవాలని బెదిరింపులకు గురి చేస్తున్న పట్టణ సీఐ పై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. మహబూబాబాద్ రోడ్డులో ఉన్న సాయి రియల్ ఎస్టేట్ లో భూమి అమ్మకాలపై ఎలాంటి సంబంధం లేదని అన్నారు. 25సంవత్సరాల నుండి భూముల అమ్మకం కొనుగోలు వ్యాపారం చేస్తున్నట్లు,ఇలాంటి అవినీతి పరుడైన సీఐ ని ఎప్పుడు చూడలేదని అన్నారు.మాటిమాటికీ పోలీసు స్టేషను కు పిలిచి అసభ్యంగా అవమానకరంగా మాట్లాడుతున్నారని కమీషన్ కు తెలియజేశారు.అధికార పార్టీ నాయకులతో సెటిల్ చేసుకోకపోతే నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి జైలుకు పంపుతానని బెదిరిస్తున్నట్లు తెలిపారు.ఇలా బెదిరింపులకు దిగుతున్న పట్టణ సీఐ పై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని రామస్వామి నాయక్ ఎస్సీ, ఎస్టీ కమిషన్ ను కోరారు.



## కుమారస్వామి గౌడ్ కుటుంబానికి గౌడ సంఘం 10 వేల వితరణ

గణపురం, నవంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య : గణపురం మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడుపెరుమళ్ళ కుమార స్వామి గౌడ్ సోమవారంఅనారోగ్యంతో మృతిచెందగా అతని కుటుంబానికి గౌడ సంఘం ఆధ్వర్యంలోరూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘంఅధ్యక్షులు మా దాసు రవి గౌడ్ మాజీ సర్పంచ్నారగాని దేవేందర్ గౌడ్, మామిండ్లమల్లికార్జున్ గౌడ్, మాదాస్ మొగిలి గౌడ్, మార్క కుమార్ గౌడ్ తాళ్లపల్లి యాదగిరి గౌడ్, రావుల అశోక్ గౌడ్, మంద రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కుందూరు పల్లి లో ఉచిత కంటి వైద్య శిబిరం



గణపురం (రూరల్ )నవంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య: చెల్పూర్ గ్రామ పంచాయతీ కుందూరు పల్లిలో బుధవారం వంగ వెంకటమ్మ దుర్గయ్య ల జ్ఞాపకార్థం ఉచిత కంటి వైద్య శిబిరం లయన్స్ క్లబ్ పర్కాల కంటి వైద్య సహాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారుగా 120 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించి 25 మందికి కంటి ఆపరేషన్ కు ఎంపిక చేశారు.వారికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయిస్తామని లయన్స్ క్లబ్ ఆప్తాల్మిక్ గుంటోజు వెంకన్న కంటి వైద్య శిబిరం నిర్వాహకులు వంగ కుమారస్వామి లు తెలిపారు ఉచితంగా 35 వేల మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇవ్వటం జరిగిందని ఈకార్యక్రమంలో ఆల్గం శ్రవణ్ శెట్టి రవి ,, రమేష్, యూత్ నాయకులు పాల్గొన్నారు.



## ఆరోగ్యశాఖ పుస్తకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్

భూపాలపల్లి సూర్య ప్రతినిధి నవంబర్ 27 మేజర్ న్యూస్: వైద్య ఆరోగ్య శాఖ తయారు చేసిన ప్రజా ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం చేతి పుస్తకం (హ్యాండ్ బుక్)ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం తన చాంబర్ లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణలో ప్రజలు అనుసరించాల్సిన ఆరోగ్య సూత్రాలు ఈ పుస్తకంలో పొందుపరిచినట్లు తెలిపారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న వైద్యులకు ఎం.ఓలకు, ప్రోగ్రాం అధికారులకు ఈ పుస్తకం మార్గ నిర్దేశంగా ఉపయోగ పడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, ప్రోగ్రామ్ ఆఫీసర్లు, డెమోలు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చర్యలు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### సంక్షేమ వసతి గృహాలు తనిఖీ చేసిన అధికారులతో సమీక్షించిన కలెక్టర్




వరంగల్ టౌన్, నవంబర్ 27, మేజర్ న్యూస్ సూర్య: సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం , మౌలిక సదుపాయాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంక్షేమ వసతి గృహాలు ప్రభుత్వ విద్యాసంస్థల్లో భోజనం నాణ్యత, మౌలిక సదుపాయాలు తెలుసు కునేందుకు జిల్లా వ్యాప్తంగా నియమించిన 46 మంది జిల్లాస్థాయి అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీవోలతో కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వసతి గృహాలు, ప్రభుత్వ విద్యా సంస్థల్లో రెండు రోజులపాటు విస్తృతంగా తనిఖీలు చేసి అక్కడి పరిస్థితులపై అధికారులు నివేదికలు అందజేయాలని కలెక్టర్ ఆదేశించిన మేరకు తనిఖీ చేసి అధికారులు నివేదికలు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నివేదిక ఆధారంగా సక్రమంగా నిర్వహణ జరగని సంబంధిత సంక్షేమ వసతి గృహం, ప్రభుత్వ విద్యా సంస్థలు, పాఠశాలల బాధ్యులు, అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అధికారులు తరచుగా ఆయా మండలాలలోని వసతి గృహాలకు ప్రభుత్వ విద్యా సంస్థలకు ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మౌళిక వసతులు కల్పించేలా చూడాలన్నారు. సమీక్ష సమావేశంలో ఇన్చార్జి అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి పుష్పలత, జిల్లా పశుసంవర్ధక అధికారి బాలకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, తహశీల్దార్లు, ఎంపిడిఓ లు, తనిఖీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహణకు

# అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి



### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్




ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 27 (మేజర్ న్యూస్): జిల్లా కేంద్రంలోని డి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్లో నవంబర్ 29న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ తన ఛాంబర్ లో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహణపై అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా నవంబర్ 29న రాష్ట్రం నుంచి ప్రజా ప్రభుత్వం పిలిచింది పేరుతో అంతడుపుల నాగరాజు సారథ్యంలో ములుగు జిల్లాకు విచ్చేసి వివిధ కళా రూపాలలో ప్రభుత్వ కార్యక్రమాలు, గత సంవత్సర కాలంలో సాధించిన విజయాలను తెలుపుతూ కళా ప్రదర్శనలు చేయడం జరుగుతుందని అన్నారు. 29న జిల్లా కేంద్రంలో మధ్యాహ్నం 3 గంటల నుండి ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహించనున్నట్లు, ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు హాజరవుతారని అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఎర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి పాణినీ, ఎం అండ్ హెచ్ ఓ ఎన్. గోపాల్ రావు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ప్రకాష్, డి డబ్ల్యు ఓ శిరీష, ఎస్సీ కార్పొరేషన్ అధికారి తుల రవి, డిపిఆర్ఓ రఫీక్, ములుగు ఎమ్మార్వో విజయభాస్కర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పక్కాగా సర్వే సమాచారం నమోదు జరగాలి

### బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

### సర్వే డేటా నమోదు తీరు పరిశీలన

వరంగల్ టౌన్ నవంబర్ 27, మేజర్ న్యూస్ సూర్య: పక్కా గా సర్వే సమాచార నమోదు జరగాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మెప్మా సమావేశ మందిరంలో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే డేటా నమోదు తీరును కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారు లకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సమాచారం లో ఎలాంటి పొరపాట్ల కు ఆస్కారం లేకుండా జరగడానికి ఎన్యుమరేటర్లు ఆపరేటర్లు





కలిసి సంయుక్తంగా నిర్వహిస్తారని ఈ మొత్తం అదనపు కమిషనర్ డిప్యూటీ కమిషనర్ లు పన్నుల అధికారి తో పాటు సూపర్ వైజర్ లు పర్యవేక్షిస్తారని ఒక్కో దరఖాస్తు డేటా నమోదు చేయడానికి కనీసం 10 నిమిషాల సమయం పడుతుందని తెలిపారు. నెట్ వర్క్ సమస్యలు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని తొలి రెండు రోజులు డేటా నమోదు మందకొడిగా కొనసాగిన తరువాత పుంజుకుంటుందని కమిషనర్ ఆశాభావం వ్యక్తం చేశారు. నగర పరిధి లో డేటా నమోదుకు బల్దియా ప్రధాన కార్యాలయం తో పాటు వివిధ ప్రైవేటు కళాశాలల్లో కుడా డేటా నమోదు చేయడానికి ఏర్పాట్లు చేసినట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోన , డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, పన్నుల అధికారి బిర్రు శ్రీనివాస్ , ఆర్వో షహజాది బేగం , టీఎంసీ రమేష్, ఐటీ మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో 10/10 జీపీఏ సాధించాలి






### విద్యార్థులు పట్టుదలతో చదవాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, నవంబర్ 27 ,మేజర్ న్యూస్ సూర్య: పది ఫలితాలలో 10/10 జిపిఏ సాధించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం జనగామ మండలంలోని చౌడారం గ్రామ పంచాయతీలోని కేజీవీబీ పాఠశాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, పర్యవేక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేస్తూ విద్యార్థులతో మాట్లాడారు. భోజనం ఎలా ఉంది? మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు అలాగే పాఠశాలలో మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పదవ తరగతి క్లాస్ రూమ్ కి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు ఏ, బీ, సీ క్యాటగిరీ ప్రకారంగా ఉన్న విద్యార్థుల వివరాలను టీచర్ల ను అడిగి తెలుసు కున్నారు. అభ్యాస దీపికను అనుసరిస్తున్నారా? ప్రతి రోజూ ఉదయం ఎన్ని గంటలకు లేస్తున్నారు? మీ దినచర్య ఏంటి?ఎంత మంది మీలో 10/10 జీపీఏ సాధిస్తారు?అని అడిగారు. ఈ క్రమంలో విద్యార్థులు స్పందిస్తూ మేము అందరం బాగా చదువుతున్నామని, అభ్యాస దీపికను అనుసరిస్తున్నామని, ప్రతి రోజూ ఉదయం 5 గంటలకు నిద్ర లేచి చదువుకుంటు న్నామని తెలిపారు. అందరం 10/10 జీపీఏ సాధిస్తామని ఎంతో నమ్మకంగా వారు కలెక్టర్ కు వివరించారు. సిలబస్ ను సకాలంలో పూర్తి చేయాలని, ప్రత్యేక తరగతులను నిర్వహించాలని, పదవ తరగతిలో ఈసారి వంద శాతం



ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. అదే విధంగా 10/10 జీపీఏ సాధించే విధంగా పట్టుదలతో చదవాలన్నారు. విద్యార్థులందరికీ కలెక్టర్ ఆల్ ది బెస్ట్ తెలిపారు. పర్యవేక్షణలో కలెక్టర్ వెంట గౌసియా బేగం, తహసీల్దార్ వెంకన్న, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, నవంబర్ 27, మేజర్ న్యూస్: ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ యార్డును జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, ధాన్యం కొనుగోళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మార్కెట్ లో రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించి, ఎక్కువ రోజులు రైతులు వేచి చూడకుండా తేమ శాతం వచ్చిన వెంటనే ధాన్యాన్ని కాంటా పూర్తి చేసి ఓపిఎంఎస్ లో నమోదు చేయాలన్నారు ఇప్పటి వరకు ఈ కేంద్రం ద్వారా జరిగిన కొనుగోళ్ల గురించి కలెక్టర్





వివరాలు అడగగా వ్యవసాయ మార్కెట్ కమిటీ జనగామ వద్ద ఐకేపి ఆధ్వర్యంలో11608 క్వింటాలు దొడ్డు రకం ధాన్యాన్ని 176 మంది రైతుల నుండి కొనుగోలు చేసి మిల్లుకు పంపడం జరిగిందని తెలిపారు. 1069.60 క్వింటాలు సన్న ధాన్యం 22 మంది రైతుల నుండి కొనుగోలు చేసి మిల్లు కు పంపడం జరిగినదని, రైతులందరికి సకాలంలో డబ్బులు కూడా చెల్లించడం జరిగిందని కొనుగోలు కేంద్రం నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో డిసియస్ఓ సరస్వతి, డి.యం నరేందర్, డి.టి సి.యస్ శ్రీనివాసు, ఐ కే పి సి.సి.శ్రీనివాస్ కొనుగోలు కేంద్ర ఇంచార్జి దేవేంద్ర,అనిత తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మాన్ని సంరక్షించుకోవాలి



తరిగొప్పుల నవంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య): హిందూ ధర్మం ఎంతో పురాతనమైనది వివిధ మతాల మధ్య విద్వేషాలకు తావు లేకుండా దుశ్చర్య మతమార్పిడి జరగకుండా హిందూ ధర్మాన్ని కాపాడుకోవాలని పలువురు పిలుపునిచ్చారు తరిగొప్పుల మండల కేంద్రంలో బుధవారం రోజున హిందూ చైతన్య రథయాత్ర కు మండల ప్రజలు ఈ రథయాత్రకు భాజా భజంత్రీలు, మేళ తాళాలు, డప్పు చప్పులతో, మహిళలు విశ్వహిందూ పరిషత్, బిజెపి నాయకులు కార్యకర్తలు అర్చకులు ఘనస్వాగం పలుకుతూ జైశ్రీరామ్ జైశ్రీరామ్ జై హనుమాన్ అనే నినాదాలతో హోరెత్తించారు ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని రక్షించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని హిందూ ధర్మం అనేది మతం కాదని ఇది ఒక జీవన విధానం అని వారు పేర్కొన్నారు కార్యక్రమంలో అర్చకులు దేవాలయాల కమిటీ రామ్ బ్రహ్మాచారి సతీష్ తిరుమలేష్ నాగరాజు రవి శ్రీనివాస్ రాజు యాదగిరి బజరంగ్దళ్ సభ్యులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

### కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలి

### గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచుకోవాలి

### అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్





రఘునాథపల్లి నవంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య:- మండలంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ పర్యటించి ఖిలాషా పూర్, వెల్ది , అశ్వరావు పల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ



తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా కేంద్రం నిర్వాహకులతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలన్నారు.రైతులకు త్రాగునీరు, టెంట్, వంటి సౌకర్యాలను తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ధాన్యానికి సరిపడే విధంగా గన్ని బ్యాగులు తెప్పించుకోవాలన్నారు.అదే విధంగా లారీలను కూడా సిద్ధంగా ఉంచుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదే రోజు రవాణా చేపట్టాలన్నారు.అదనపు కలెక్టర్ వెంట తహశీల్దార్ మోసిన్, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ దీక్షా దివాస్‌లో

# భాగస్వాములు కావాలి

### రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు



పరకాల రూరల్ నవంబర్ 27 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన టువంటి ప్రతి ఒక్క ఉద్యమకా రుడు ప్రజా సంఘాల నాయకు లు దీక్షా దివాస్ లో భాగస్వా ములు కావాలని బిఆర్ఎస్. రాష్ట్రనాయకులు,తెలంగాణ .రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన విద్యార్థు లు, ఉద్యమకారులు,ప్రజా సం ఘాల నాయకులు, కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు,ఉపాధ్యాయులు, లా యర్లు, వైద్యులు,వివిధ సంఘాల వారు భాగస్వాములు కావాలని ఉద్య మకారుడు నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు.ఈ సందర్భంగా నాగుర్ల వెంకటేశ్వ ర్లు మాట్లాడుతూ 2001 నుండి కేసీఆర్ వెంట నడిచానని, తెలంగాణ రాష్ట్రం కోసం తెలంగాణ వచ్చుడో.. కెసిఆర్ సచ్చుడో.అనే నినాదంతో నవంబర్ 29న దీక్షను చేపట్టిన రోజు సందర్భంగా తెలంగాణ ఉద్యమం కోసం ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ దీక్షా దివాస్ ను ఘనంగా నిర్వహించుకోవాలని,అందులో అందరు భాగస్వాములు కావాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన వ్యక్తిగా, పది సంవత్సరాల్లో దేశంలోనే రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపిన కేసీఆర్ చరిత్రను ఎవరు రూపుమాపలేరని అన్నారు.భవిష్యత్ తరాలకు కేసీఆర్ చరిత్రను,తెలంగాణ ఉద్యమ ఘట్టాలను తెలిపేందుకు దీక్ష దివాసులో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

## నేటి నుంచి ప్రజాపాలన విజయోత్సవాలు

### కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ ప్రతినిధి, నవంబర్ 27, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలన విజయోత్సవ కార్యక్ర మాలు ఈ నెల 28 తేదీ అనగా నేటి నుండి డిసెంబర్ 2 తేదీల్లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.వరంగల్ నగరంలోని కాకతీయ మెడికల్ కళాశాల (కె ఎం సి) లోని ఎన్ ఆర్ ఐ మిలినియం హాల్ లో నేడు (28 తేదీన గురువారం) మధ్యాహ్నం 3.00 గంటలకు అంతడుపుల నాగరాజు బృందం కళాకారులచే ప్రజా ప్రభుత్వం పిలిచింది సాంస్క ృతిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా డిసెంబర్ 2వ తేదీన జయ జయహే ప్రజాపాలన పేరుతో అలేఖ్య కళాబృందాలచే కార్యక్ర మాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పథకాలు, సాధించిన విజయా లను వివిధ కళా రూపాల్లో ప్రదర్శిస్తారని వివరించారు. అధిక సంఖ్యలో నగరప్రజలు హాజరుకావాలని కలెక్టర్ కోరారు.

# హిందూ ముస్లిం భాయి భాయి



## అయ్యప్ప స్వాములకు భిక్ష దాతగాముస్లిం దంపతులు

### మండల ముస్లిం మైనార్టీ నాయకులుఅస్గర్ అలీ

నెల్లికుదురు నవంబర్ 27మేజర్ న్యూస్(సూర్య) మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి దీక్ష తీసుకున్న స్వాములకు కులమతాలతో సంబంధం లేకుండాఏ దేవుడైన భక్తి ముఖ్యంఅంటూ బుధవారం మండల కేంద్రంలో నిరంగనాయక స్వామి దేవాలయంలోగురు స్వామివెంకటాచారి మంత్రోచ్చరణతో అస్గర్ అలీ దంపతులు అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించి ,నైవేద్యం సమర్పించి దీక్ష తీసుకున్న స్వాములకు భీక్షదాతగా నిలిచారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వాములకు భీక్ష పెట్టడంమా అదృష్టం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిసిహెచ్ వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు రత్నపురం యాకయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులుగడ్డం అరుణ్ కుమార్,సట్ల యాకయ్య,ఆకుల కొమురయ్య,ఆకుల నరసయ్య, స్వాములు మల్లం యాకయ్య,ఈశ్వర్, కొమురెల్లి,వరిపెల్లి పూర్ణచందర్ అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.





## మత్స్య గిరీషుని సన్నిధిలో

## శబరిగిరీషునికి ప్రత్యేక పూజలు

శాయంపేట, నవంబర్ 27, ( సూర్య న్యూస్ ) : మండల కేంద్రంలోని మత్స్యగిరి స్వామి దేవాలయంలో శబరి గిరీసుడు అయ్యప్ప స్వామికి అర్చ కులు ఆరుట్ల కృష్ణమా చార్యులు, దేవాలయ కమిటీ చైర్మన్ సామల బిక్షపతి బుధవారం ఉదయం గ్రామంలోని అయ్యప్ప స్వాములతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు కృష్ణమాచార్యులు హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి అష్టోత్తరాలతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు దిద్ది రమేష్, బల్లెపల్లి సదానందం, కొప్పుల శ్రీధర్ రెడ్డి, గట్టు కిషన్, గోరంటల ప్రశాంత్, అఖిల్ చంద్ర, భక్తులు పాల్గొన్నారు.

## రాజకీయ బిసి రిజర్వేషన్లపై

## జరిగే చర్చను విజయవంతం చేయాలి

### వరిపెల్లి ఉప్పలయ్య



నెల్లికుదురు నవంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య) బీసీ రాజ్యాధికార సమితివ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ ఆదేశాల మేరకు రాజకీయ బీసీ రిజర్వేషన్లపైజరిగే చర్చను విజయవంతం చేయాలని బీసీ రాజ్యాధికార సమితి మండల ఇన్చార్జ్ వరిపెల్లి ఉప్పలయ్య అన్నారు.బుధవారం మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఉప్పలయ్య మాట్లాడుతూ మండలంలో జరిగే బీసీ రాజ్యాధికార సమితి విస్తృతస్థాయి సమావేశం కమిటీల నిర్మాణం,ఈ డబ్ల్యూ ఎస్లరిజర్వేషన్లపై చర్చ,జీవో నెంబర్ 29 పై చర్చ,అలాగే బీసీలపై జరిగే రిజర్వేషన్లపై నవంబర్ 28న స్థానిక అతిథి గృహంలో చర్చలు జరుగుతాయని అన్నారు.ఈ చర్చలకుముఖ్య అతిథులుగారాష్ట్ర కార్యదర్శి ముంజల రాజేందర్ గౌడ్,మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగండి వీరేందర్ హాజరవుతున్నారని ,విద్యార్థులు ఉద్యోగులు మేధావులు,కుల సంఘాలు,మీడియా సోదరులుఅత్యధిక సంఖ్యలో హాజరుకావాలనిఅన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా యూత్ ఇంచార్జ్ పులిగిల్ల లింగేష్ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాన్ని

## పరామర్శించిన మాజీ ఎంపీపీ

శాయంపేట,నవంబర్ 27,( సూర్య న్యూస్ ): మండలంలోని పెద్ద కొడపాక గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కోగిల తిరుపతి తల్లి కొగిల ఎల్లమ్మ అనారోగ్యంతో మంగళవారం సాయంత్రం మృతి చెందగా విషయం తెలుసుకున్న శాయంపేట మండలం మాజీ ఎంపీపీ వెతుకు తిరుపతిరెడ్డి బుధవారం ఎల్లమ్మ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి ప్రకాడ సానుభూతిని తెలియజేశారు. ఆమె ఆత్మకు శాంతి కురాలని కోరుకున్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు మారేపల్లి మోహన్, గ్రామ శాఖ అధ్యక్షులు గాజే రాజేందర్, దాసి శ్రావణ్ కుమార్, పరకాల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మారేపల్లి నందం, నాయకులు సావుల్ల కిష్టయ్య, కరణ్ బాబు, అమ్మ అశోక్, సావాసి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలి

## హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్

## వైభవంగా ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాలు

## అలరించిన సాంస్కృతిక సారథి కళాకారుల ఆటాపాట



హనుమకొండ ప్రతినిధి ,నవంబర్ 27, మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి రాథోడ్ రమేష్ అన్నారు. బుధవారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లోని పద్మశ్రీ డాక్టర్ నేరెళ్ళ వేణు మాధవ్ కళా ప్రాంగణంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమాన్ని సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనకు ఏడాది పూర్తి కావొస్తున్న సందర్భంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమం లో భాగంగా హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లోని పద్మశ్రీ నేరెళ్ళ వేణుమాధవ్ కళా ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆర్డీవో రాథోడ్ రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విజయోత్సవాలు కార్యక్రమాన్ని ఆర్డీవో రాథోడ్ రమేష్ హనుమకొండ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి గంగవరపు వెంకట భానుప్రసాద్, ఇతర అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను తీసుకువచ్చిందన్నారు. రాష్ట్రంలోని పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగానే ప్రజల సంక్షేమానికి గ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు. మహిళలు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు పథకాన్ని అమలు చేస్తుందని, రూ. 500లకే వంట గ్యాసు పథకం అందిస్తుందన్నారు. అనంతరం హనుమకొండ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి గంగవరపు వెంకట భానుప్రసాద్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కళాకారులు తమ ఆటాపాటలు, ప్రదర్శనలతో ఆకట్టుకున్నారని అన్నారు. విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో ప్రజా పాలన లో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను తమ ఆటాపాటలతో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు అంతడుపుల నాగరాజు బృందం ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ కళాకారులు చక్రాల రఘు బృందం తమ ప్రదర్శనలతో అలరించారు. కార్యక్రమంలో పలువురు కళాకారులు, ప్రజలు పాల్గొన్నారు.







## వంచనగిరిలో వైభవంగా పోచమ్మ బోనాలు

### బోనమెత్తిన మంత్రి కొండా సురేఖ



మొదటి పేజీ తరువాయి..

మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ పోచమ్మ బోనాల పండగ లో పాల్గొన్నారు.డప్పు వాయిద్యాలతో,పోతరాజు వేషా లతో వైభవంగా నిర్వహించారు.కొండా దంపతుల ఆద్వర్యంలో బోజనాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రడం భరత్,అల్లం మర్రెడ్డి,కందికొండ రాజు,మాదసి రాంబాబు ,శ్రావ ణ్, కార్తీక్ రణధీర్,పరుష,శివ,విఠల్,అనిల్ శ్రీధర్, కార్తీక్, హరికృష్ణ ,రందీప్ కాంగ్రెస్ కార్యకర్తలు,కొండా అభిమానులు ,వంచనగిరి గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# తప్పుడు దరఖాస్తులకు అతనే ఘనుడు

- కార్యదర్శి పాత్ర పై అనుమానం

- కరువైన విచారణ...

- ఫోర్జరీ చేసిన ఘనుడు మరో అవతారం

- కార్యదర్శుల సంతకాల ఫోర్జరీ కామన్

- నకిలీ స్టాంపులకి ఆయనే కేరాఫ్

నర్సంపేట, నవంబర్ 27,సూర్య మేజర్ న్యూస్:స్వయంగా కార్యదర్శి మధు తన సంతకం ఫోర్జరీ అయిందని తెలిపాడు కానీ ఇక్కడ ఫిర్యాదు చేయడానికి ముందుకు రాలేదు,అంతే కాకుండా మండల పంచాయతీ అధికారికి సైతం ఆయన అందుబాటులో లేడు.కొన్ని నెలలుగా సెలవులో ఉన్నట్లు మండల అధికారి రామ్మోహన్ తెలిపారు.అయితే సదరు కార్యదర్శి పాత్ర ఏమైనా మరణ ధృవీకరణ పత్రం సృష్టించే క్రమంలో ఉందా అందుకే ఫిర్యాదుకు ముందుకు రావటం లేదు అనే అనుమానం కలుగుతుంది అని మండల శాఖ అధికారికి తెలుపగా ఆయన సైతం ఒకింత అనుమానం వ్యక్తం చేయడం తో అనుమానాలకు బలం చేకూరుతుంది.గ్రూప్ 2 పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న అని అంటున్న కార్యదర్శి మధు ఆయన సంతకానికి ఏమాత్రం విలువ ఇస్తున్నాడు అనేది అర్థం చేసుకోవచ్చు.అంతే కాకుండా తమ కార్యదర్శుల అందరి సంతకాలు మరియు స్టాంపు లు సైతం రాకేష్ దగ్గర ఉంటాయని,తప్పుడు రిజిస్ట్రేషన్ ల,లోన్లు ఇప్పించే క్రమంలో వాడుతారని కార్యదర్శి తెలిపారు.ఇది వరకు సైతం సంతకం ఫోర్జరీ చేయగా మందలించినట్లు తెలిపారు.జిల్లా అధికారులు స్పందించి గ్రామ పంచాయతీ లో జరిగిన ఈ సంఘటన పట్ల మరియు కార్యదర్శుల సంతకాలు ఫోర్జరీ చేస్తున్న రాకేష్ పై చర్యలు తీసుకోవాలి.



**- తప్పుడు రిజిస్ట్రేషన్ లకు కేరాఫ్...**

ఒకరి ఇల్లు మరొకరికి రిజిస్ట్రేషన్,చనిపోయే వారి ఆస్తుల రిజిస్ట్రేషన్,తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించడం,సంతకాలు ఫోర్జరీ తదితర పనుల్లో రాకేష్ అరితెరినట్లు సమాచారం.సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తనకు ప్రత్యేక నెట్వర్క్ ఉంటుందని,ఆయన పెట్టే ఫైల్ ధర ఎక్కువగా ఉంటుంది అని కార్యాలయంలో వినికిడి.అందుకే తప్పుడు రిజిస్ట్రేషన్ బయట కు తెలిసే వరకూ రద్దు చేశారు కానీ రద్దు జరిగేది కాదు అని సమాచారం.పైసలు పంచి పనులు చేయిస్తాడు అని రాకేష్ కు పేరుంది.

**- అరా తీసిన నిఘా వర్గాలు**

రాకేష్ మోసాలు,సంతకాల ఫోర్జరీ,తప్పుడు రిజిస్ట్రేషన్ లపై నిఘా వర్గాలు అరా తీశాయి.నిఘా వర్గాలు అందుకున్న సమాచారం తో అయిన రాకేష్ దందాలకు అడ్డు కట్ట పడాలి.



## ఖర్గే ను కలిసిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, నవంబర్ 27,సూర్య మేజర్ న్యూస్:స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ను న్యూ ఢిల్లీలోని తన స్వగృహంలో కలిశారు.ఈ సందర్భంగా ఆయన జిల్లాలో జరుగుతున్న పలు అభివృద్ధి,రాజకీయ అంశాలను ఖర్గే దృష్టికి తీసుకెళ్లారు.

# మాదక ద్రవ్యాల నిరోధానికి సమిష్టి కృషి చేయాలి

## యువత, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ టౌన్ నవంబర్ 27, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నిరోధానికి సమష్టి కృషి చేసి యువత, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు యువత బానిస కాకుండా అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా కళాశాలలు, పాఠశాల విద్యార్థి దశ నుంచి యువత మత్తుకు బానిసగా మారుతున్నదని మాదక ద్రవ్యాల వినియోగం, రవాణాపై ఉక్కుపాదం మోపేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో బాధ్యతగా



పని చేయాలన్నారు. వాటిని పూర్తి స్థాయిలో అరికట్టేందుకు కృషి చేయాలన్నారు. ఏర్పాటు చేసిన 240 ప్రహరీ క్లబ్ ల ద్వారా విద్యార్థులు, యువతకు అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో చర్యలు తీసుకోవాలన్నారు. డిసిపి రవీందర్ మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాల నిరోధానికి పోలీస్శాఖ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని, గంజాయి సాగు, వినియోగం, రవాణాకు సంబంధించి క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేసి ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించాలని వ్యవసాయ, అటవీ తదితర శాఖల అధికారులను కోరారు. గంజాయి సాగు చేయొద్దని ఏఈవోలతో రైతులకు అవగాహన కల్పించాలని, సాగుచేసే వారిపై కేసులు నమోదు చేసి వారి ఆస్తులు జప్తు చేస్తామని హెచ్చరికలు జారీ చేయాలన్నారు. ఎక్సైజ్ తదితర శాఖలకు పోలీసుశాఖ నుంచి పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, డీఎస్పీ సైదులు, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ అరవింద్ కుమార్, జిల్లా వైద్యా ఆరోగ్యాధికారి సాంబశివరావు, ఎఫ్ ఆర్ ఓ సందీప్, జిల్లా విద్యాధికారి జ్ఞానేశ్వర్, అసిస్టెంట్ ఎక్సైజ్ అధికారి మురళీధరన్, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయంలో రైతులకు సహకార సంఘాలు చాలా కీలకం

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి రూరల్ నవంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య: వ్యవసాయంలో రైతులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు విస్తృ తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహణలో సహకార సంఘాలు చాలా కీలకమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో బహుళ ప్రయోజన సహకార సంఘాలు ఏర్పాటుపై రెవెన్యూ, సహకార, వ్యవసాయ, ఉద్యాన, మత్స్య, పశు సంవర్ధక, వరంగల్, కరీంనగర్ డిసిసిబి డిజిఎం, ఎజిఎంలతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేదలు, రైతుల సంక్షేమం కోసం నూతన బహుళార్ధ మత్స్య, గొర్రెల పెంపకందారులు, వ్యవసాయ, ఉద్యాన, కల్లుగీత కార్మికులు, మహిళా స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సహకార సంఘాలు ద్వారా రైతులకు ఇన్ పుట్ సబ్సిడీలు అందించి రైతుల ఆర్థికాభివృద్ధికి సహకారాన్ని అందించేందుకు బహుళ ప్రయోజన సహకార సంఘాలు ఏర్పాటు అవశ్యత ఉందని తెలిపారు. సహకార బ్యాంకులను బలోపేతం చేయడం ద్వారా ఆర్బీఐ తమ వినియోగదారులకు డోర్-స్టెప్ బ్యాంకింగ్ సేవలను అందించడానికి అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సహకార శాఖ అధికారి వాల్యానాయక్, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, ఉద్యానవన శాకాధికారి సంజీవరావు, పశుసంవర్ధక శాఖ అధికారి డా కుమారస్వామి, మత్స్య శాఖ అధికారి అవినాష్, కరీంనగర్ డిసిసిబి డిజిఎం బ్రహ్మానందరావు, వరంగల్ డిసిసిబి ఎజిఎం స్రవంతి, నాబార్డు డీడీఎం రవి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం



### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

### జిల్లాలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



జనగామ అర్బన్, నవంబర్ 27, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వం వైద్యానికి పెద్ద పీఠ వేసి ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందేలా తగు ఏర్పాట్లు చేసిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం, జిల్లాలోని చంపక్ హిల్స్ వద్ద గల మాతా, శిశు ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓపీ బ్లాక్ ను పరిశీలించి, ఓపీ సేవలను మరింతగా పెంచాలన్నారు. ఓపీ, స్కానింగ్ వివరాల రిజిస్టర్లును తనిఖీ చేసి, గర్భిణీలను పరీక్షించాక ఆ వివరాలను అబ్జర్వేషన్ రిజిస్టర్లలో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. అన్ని రిజిస్టర్లను సరైన విధంగా నిర్వహించాలని, సరైన టెస్టులు, చికిత్స, మందులు సమయానుగుణంగా ఇవ్వాలని ఆదేశించారు. ఆసుపత్రి వైద్యులు, నర్సులు, సిబ్బంది సమయపాలన తప్పని సరిగా పాటించాలని, రోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని, ఆసుపత్రుల్లో సరిపడా అన్ని వసతులు, వైద్య పరికరాలు, ఔషధ నిల్వలు ఉండేలా సరి చూసుకోవాలన్నారు. అలాగే ప్రసూతి వార్డును, నవజాత శిశు కేంద్రాన్ని, పిల్లల వార్డును సందర్శించి, సంబంధించిన వివరాలపై ఆరా తీశారు. ప్రసూతి వార్డ్ లో డెలివరీ అయిన పేషెంట్ లను ఆసుపత్రిలో అందిస్తున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు వైద్యశాలలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? వైద్యులు అందుబాటులో ఉంటున్నారా.. ఆహారం ఎలా ఉంది? ఔషధాలు సక్రమంగా అందిస్తున్నారా? పిల్లల వార్డులో సరిపడా బెడ్లు ఉన్నాయా? నవజాత శిశు కేంద్రంలో వైద్యం ఎలా ఉంది? అని అడిగారు. ఈ క్రమంలో వారు స్పందిస్తూ ముందుగా ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లామని అక్కడ తగ్గకపోతే ఇక్కడకు వచ్చామని, ఈ ఆసుపత్రిలో అన్ని సదుపాయాలు బాగున్నాయని తెలిపారు. వైద్యులు, సిబ్బంది మంచిగా చూస్తున్నారని, సమయానికి తగ్గట్లుగా ఆహారం, మందులు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఎంతో ఖరీదు గల వైద్యం ఇక్కడ అందుతుందని పేషెంట్లు కలెక్టర్ కు వివరించారు. అనంతరం క్యాంటీన్ ను తనిఖీ చేసి, ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నాణ్యమైన, శుచికరమైన భోజనాన్ని అందించాలని నిర్వాహకులకు కలెక్టర్ సూచించారు. తనిఖీలో కలెక్టర్ వెంట హాస్పిటల్ సూపరింటెండెంట్ మధుసూదన్ ,సంబంధిత అధికారులు, వైద్యులు, నర్సులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# కాసాని వీరేష్ కు రాజకీయాల్లో ఉజ్జ్వల భవిష్యత్తు ఉండాలి

### కోటగుళ్లలో ముదిరాజ్ మహాసభ నాయకుల ప్రత్యేక పూజలు

గణపురం (రూరల్) నవంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య:ముదిరాజ్ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాసాని వీరేష్ త్వరలో రాజకీయ అరంగేట్రం చేయనున్నారని వారికి ఉజ్వల భవిష్యత్తు ఉండాలని కోరుతూ ముదిరాజ్ మహాసభ నేతలు బుధవారం కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కాసాని వీరేష్ పేరున ప్రత్యేక అర్చన చేయించారు. ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ అధ్యక్షతన గణపేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి





ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ పూజ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాసాని వీరేష్ ముదిరాజ్ రాజకీయ పురోగతి మహోన్నతంగా ఉండాలని ఆ పరమేశ్వరుని కోరుతూ వారి పేరున వేద బ్రహ్మనుల చే అర్చన చేయడం జరిగిందని నాయకులు తెలిపారు. ఈ పూజ కార్యక్రమంలో జిల్లా యూత్ అధ్యక్షులు ఎదుల శ్రీధర్ ముదిరాజ్ గణప సముద్రం చైర్మన్ మల్లవేణి రాజు ముదిరాజ్ ప్రధానకార్యదర్శి కొంతం గణపతి ముదిరాజ్ జిల్లా నాయకులు ఎంపీటీసీ గంట గోపాల్ ముదిరాజ్ అల్లం స్వామి ముదిరాజ్ ఆకుల దామోదర్ ముదిరాజ్ మాల రవి ముదిరాజ్ తీగల సారంగపాణి చెక్క కుమారస్వామి తదితర ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన ప్రజాపాలన విజయోత్సవాల వ్యాస రచనల పోటీలు




పరకాల, నవంబర్ 27, మేజర్ న్యూస్ సూర్య, పరకాల పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి సంపతి రమాదేవి ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవాల వ్యాస రచనల పోటీలు ఘనంగా ముగిసాయి. ప్రథమ స్థానంలో బి. శ్రీశృత గరల్స్ హై స్కూల్, బి. ప్రణతి టిఎస్ డబ్ల్యూఆర్ఎస్ ఆత్మకూరు ద్వితీయ బహుమతి గెలుపొందినట్లు ఎంఈఓ ఎస్. రమాదేవి తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ గౌస్ పాషా, మధులు న్యాయ నిర్ణేతలుగా బి. స్వామి, ఎం. రవిందర్, సిఆర్ పి రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి సైన్స్ ఫేర్ కి సిద్దార్థ విద్యార్థిని పల్లకొండ శ్లోక



చెన్నారావుపేట నవంబర్ 27 (సూర్య మేజర్ న్యూస్): నర్సంపేటలో జరుగుతున్న జిల్లా స్థాయి సైన్స్ ఫేర్ లో సిద్ధార్థ హైస్కూల్ లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని పల్లకొండ శ్లోక పాల్గొంది. విద్యార్థిని తక్కువ ఖర్చుతో ఫ్లోరైడ్ నీటిని శుభ్రపరిచే గ్రీన్ టెక్నిక్ డిఫ్లోరిడేషన్ అనే ఎగ్జిబిట్ ను ప్రదర్శించింది. ఈ ఎగ్జిబిట్ ను ప్రదర్శిస్తున్న విద్యార్థిని శ్లోకను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు గణేష్, వేణు, విష్ణు, నవీన్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కుమారస్వామి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర



గణపురం (రూరల్) నవంబరర్ 27 మేజర్ న్యూస్ సూర్య: గత 30 సంవత్సరాలుగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వీర అభిమాని గా పార్టీలో పని చేస్తూ అకాల మృతి చెందిన పెరమండ్ల కుమార్ స్వామి గౌడ్ కుటుంబ సభ్యుల్ని బుధవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరామర్శించారు. కుమారస్వామి మృతి చెందడం బాధాకరమని, మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు, ఇలాంటి సందర్భంలో ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను ఓదార్చారు ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షులు రేపాక రాజేందర్ కట్కూరి శ్రీనివాస్ కన్నెబోయిన కుమార్ యాదవ్ దూడపాక శంకర్ మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ ఎండి చోటేమియా ఓరుగంటి కృష్ణ బోనాల రాజమౌళి మల్లికార్జున్ యాదవ్ తదితరులున్నారు.

### ఎంఆర్ సి కార్యాలయంలో

## వ్యాసరచన పోటీలు

### మండల విద్యాశాఖాధికారిని బైరి సరళ



చెన్నారావుపేట నవంబర్ 27 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని ఎంఆర్ సి కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా ఎంఆర్ సి కార్యాలయంలో పునరుత్పాదక శక్తి వనరులు అనే అంశం పై మండల స్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను మండల విద్యాశాఖాధికారిని బైరి సరళ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు పోటీ పరీక్షల్లో పాల్గొనాలని తెలిపారు. ఈరోజు జరిగిన వ్యాసరచన పోటీల్లో ప్రథమ బహుమతి కెజిబివి పాఠశాల నుండి డి.స్వాతి, ద్వితీయ బహుమతి ఉప్పరపెల్లి హైస్కూల్ నుండి ఏ.సాత్విక, తృతీయ బహుమతి కెజిబివి పాఠశాల నుండి బి.స్రవంతి గెలుపొందారు. ఇట్టి విద్యార్థులు 29 నవంబర్ రోజున శంభునిపేట హైస్కూల్ లో జరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోలెపల్లి రవి, వెంకటేశ్వర్ రావు, రామకృష్ణ, యశోద, ఎంఆర్ సి సిబ్బంది స్వప్న, సీఆర్పీలు సంపత్, స్వామి, బాలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### తహశీల్దార్ నాగరాజు,మండల ప్రత్యేక అధికారి ప్రేమ్ కుమార్



నర్సింహులపేట, నవంబర్ 27సూర్య మేజర్ న్యూస్.వసతి గృహాల విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని తహశీల్దార్ చప్పిడి నాగరాజు ,మండల ప్రత్యేక అధికారి,జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధతో, ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు.ప్రతి రోజు మెనూ ప్రకారం భోజనం అధిస్తున్నారా లేదా అనేది విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థులతో మాట్లాడి ఏమైనా ఇబ్బందులు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.





## మైలారం హనుమాన్ దేవాలయంలో

# ఘనంగా కార్తీక దీపోత్సవం

### 1008 దీపాలతో ప్రత్యేక అలంకరణ

### సామూహిక గౌరీ పూజలు....

### భారీగా తరలివచ్చిన భక్తులు



గణపురం (రూరల్) నవంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని మైలారం గ్రామంలో కొలువైన ఆంజనేయ స్వామి దేవాలయంలో కార్తీక మాస ఉత్సవాలను పురస్కరించుకొని. మంగళవారం రాత్రి ఘనంగా కార్తీక దీపోత్సవం నిర్వహించారు.చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం తోపాటు గ్రామంలోని భక్తుల సహకారంతో 1008 దీపాలను వెలిగించి సామూహిక గౌరీ వ్రతాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి దీపోత్సవంలో పాల్గొన్నారు.

## ఘనంగా సెయింట్ థెరిస్సా హై స్కూల్ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు

### ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి


### బిషప్ ఉడుముల బాల




ఆత్మకూర్ . నవంబర్ 27, ( సూర్య న్యూస్): ఆత్మకూరు మండల కేంద్రంలోని సెయింట్ థెరీసా ఉన్నత పాఠశాలలో సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఆ పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జాయిస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జూబ్లీ ఉత్సవాలలో పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఈ పాఠశాల ప్రారంభించినప్పటి నుంచి పేద,బడుగు బలహీన వర్గాలకు విద్యనందిస్తున్నదని చెప్పారు. ప్రస్తుత పరిస్థితులలో ప్రైవేటు పాఠశాలలు పుట్టుకొస్తున్నప్పటికీ వాటికి దీటుగా తక్కువ ఫీజులతో ప్రాంతీయ భేదాలు లేకుండా కులమతాలకు అతీతంగా విద్యార్థులకు విద్యను అందిస్తున్నారని చెప్పారు. పాఠశాలలో విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఇతర కార్యక్రమాలు విద్యార్థులకు అందిస్తున్నారని ఆయన చెప్పారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. పాఠశాలకు వచ్చే మార్చి బడ్జెట్ తర్వాత రోడ్డు వేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ బిషప్ ఉడుముల బాల మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుంచి ఈ పాఠశాల అనేక రకాలుగా విద్యార్థులకు సేవలందిస్తూ విద్యనందిస్తున్నదని వివరించారు. ఈ పాఠశాల ముమ్ముందుకు ఉత్తమ ఫలితాలు సాధించి పైకి ఎదగాలని అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ జాయిస్ మాట్లాడుతూ ఈ ఉన్నత పాఠశాల గత 25 సంవత్సరాలుగా విద్యార్థులను విద్యతో పాటు అనేక రంగాలలో తీర్చిదిద్దుతున్నదని చెప్పారు. పాఠశాలలో డిజిటల్ క్లాస్ రూమ్స్ వంటి వాటిని ఏర్పాటు చేశామని పాఠశాల పురోగతిని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రొవిజినల్ మదర్ యూనిస్ తోపాటు ఆత్మకూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి, గతంలో పాఠశాల లో పనిచేసిన ప్రిన్సిపాల్లు తేస్సి, జైన్ మేరీ, సిస్టర్ నిర్మల్ ,సిస్టర్ క్రిష్టి, ఫాదర్స్ , పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. పాఠశాల లో రాణించిన విద్యార్థులకు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి , బిషప్ వుడుముల బాల మెడల్స్ తో పాటు ప్రశంస పత్రాలను అందించారు. విద్యార్థులను వారు అభినందించారు. సిల్వర్ జూబ్లీ ఉత్సవాలలో పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాగా కనులారా వీక్షించారు.

## ఘనంగా టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవిందర్ రావు జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన ఏరుకొండ రవీందర్ గౌడ్



ఆత్మకూరు , నవంబర్ 27, (సూర్య న్యూస్): టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవిందర్ రావు జన్మదిన వేడుకలు ఆయన స్వగృహంలో ఘనంగా బుధవారం జరుపుకున్నారు, ఆత్మకూరు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏరుకొండ రవీందర్ గౌడ్ రవిందర్ రావు ను కలిసి బోకే అందించి, శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రవిందర్ తో పాటు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బోయగాని సంపత్ కుమార్, కాంగ్రెస్ మండల నాయకులు లక్కర్స్ చందర్ లు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

### నేషనల్ ఇన్సూరెన్స్ స్కీమ్స్ కింద సెలెక్ట్ అయిన

# మేడారం ఆయుష్మాన్ ఆస్పత్రి

### జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి విపిన్ కుమార్




తాడ్వాయి నవంబర్ 27మేజర్ న్యూస్ సూర్య: మేడారం గ్రామంలోని ఆయుష్మాన్ ఆస్పత్రి నేషనల్ క్వాలిటీ ఏన్సూరెన్స్ స్కీం కింద సెలెక్ట్ అయినా మేడారం ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరమును బుధవారం జిల్లా ఉపవైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్ మేడారం ఆస్పత్రి మందిరమును సందర్శించి ,నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్. స్కీం కింద చేయవలసిన పనులను సిబ్బందితో , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తాడ్వాయి వైద్యాధికారి డాక్టర్ రణధీర్ తో సమీక్షను నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లోని మందుల నిల్వలను, రికార్డులను అసంక్రమిత వ్యాధులు బిపి, మధుమేహం పరీక్షలను మూడవ దశను 100%పూర్తి చేయాలని, నిర్ధారణ అయిన వారికి మందులను అందించాలని ఆశలకు,సిబ్బందికి సూచించారు.పిల్లల ఆరోగ్యం,వ్యాధి నిరోధక టీకాల నియంత్రణ పరిశీలించారు.అనంతరం డాక్టర్ రణధీర్ టీకాల కార్యక్రమాన్ని పరిశీలించి, లబ్ధిదారుల జాబితాను, వ్యాక్సిన్ యొక్క వివిఎం రికార్డులను పరిశీలించి, వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యతను ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందిని కోరారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డెమో సంపత్,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు,డాక్టర్.శ్యామ్,డిస్టిక్ క్వాలిటీ ఆక్సిడెంట్ మేనేజర్ శరత్,హెల్త్ సూపర్వైజర్ సరస్వతి, ఆరోగ్య కార్యకర్త తిరుపతయ్య,రాజ్యలక్ష్మి ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి వాస్య రచన పోటీలకు ఎంపిక ఐన కే. కృష్ణ



ఏటూరునాగారం నవంబర్ 27.మేజర్ న్యూస్ సూర్య: ఏటూరు నాగారం మండల కేంద్రం లో జిల్లా పరిషత్ హైస్కూల్ లో మండల స్థాయి వ్యాస రచన పోటీలలో పునరుత్పాదిక శక్తి అనే ఆశం పై వ్యాస రచన పోటీలలో జిల్లాపరిషత్ హైస్కూల్ పాఠశాల లో 9వ తరగతి చదువుతున్న కే కృష్ణ అనే బాలిక ప్రధమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయి పోటీలో ఎంపిక అయింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబశివరావు సహచర ఉపాధ్యాయులు అభినదించారు.

## ఆకుల వారి గణపురం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో పనిచేస్తున్న ప్రిన్సిపల్ పై ఎస్ఎఫ్ఐ

### ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి జాగటి రవితేజ




ఏటూర్ నాగారం నవంబర్ 27.మేజర్ న్యూస్ సూర్య : ఏటూరు నాగారం మండల కేంద్రంలో ఆయా ప్రభుత్వ పాఠశాలలో సర్వే చేయడం జరిగింది ఆకుల వారి గణపురం లో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఏటూరు నాగారం డివిజన్ కార్యదర్శి జాగటి రవితేజ మాట్లాడుతూ ఆకుల వారి గణపురం ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలలో కాంపౌండ్ వాల్ పైకి కరెంటు పెట్టాలని విద్యార్థితో పనిచేస్తున్న ప్రిన్సిపల్ పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి అన్నారు అదేవిధంగా విద్యార్థికి ఏమన్నా జరిగితే ఎవరు బాధ్యత అని అన్నారు వెంటనే పేద మధ్యతరగతి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సోడి అశోక్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎడ్ల నారాయణ రెడ్డి



చెన్నారావుపేట నవంబర్ 27 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని కోనాపురం గ్రామానికి చెందిన కల్లెపు నరేష్ – జీవన సాగరిక దంపతుల ప్రథమ పుత్రిక వామిక మొదటి పుట్టిన రోజు వేడుకలు బుధవారం జరిగాయి. అదే గ్రామానికి చెందిన ఎడ్ల నారాయణరెడ్డి చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కల్లెపు నరసయ్య, ఎల్లగౌడ్, రవి, బాబు, శ్రీకాంత్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నవ కుండీయ గాయత్రి మహాయజ్ఞం



తొర్రూరు నవంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్యనవ కుండియ మహా యజ్ఞం అంగరంగ వైభవంగా నవ కుండీలతో కన్నుల పండుగగ హరిద్వార్ శాంతి కుంజ్ వారు తలపెట్టిన మహా యజ్ఞం తొర్రూర్ గాయత్రీ పరివార్ స్థానిక బోనగిరి నరసింహయ్య ఫంక్షన్ హాల్ లో ప్రజ్ఞ పుత్రులు యన్.శివాజీ రావు , సందీప్ కుమార్ శివరాం పటేదర్ గణపతి వైష్ణవ్ గార్ల పర్యవేక్షణలో యజ్ఞాలు వేదో క్తంగా నిర్వహించడం జరిగినది కార్తీక మాసం మళ్లీ ఈ యజ్ఞం నిర్వహించడం యజ్ఞంలో కూర్చున్నటువంటి పాల్గొన్నటువంటి వారు మహా భాగ్యవంతులు ఇంతటి పుణ్యకార్యం గాయత్రి పరివార్ హరిద్వార్ శాంతి కుంజ్ వారికి తొర్రూర్ గాయత్రి పరివార్ కి స్థానిక కూర్చున్న దంపతులు కృతజ్ఞతలు ధన్యవాదములు ఈ యజ్ఞ అనంతరం భోజన ప్రసాదాలు కూడా భక్తులు స్వీకరించడం జరిగినది .ఈ యజ్ఞం లో 218 పాల్గొని ఆ గాయత్రి మాత గురుదేవులు మాతాజీ ఆశీస్సులు పొందారు

## నూతన మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

### ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు

### మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి





మహబూబాబాద్,నవంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య):- మహబూబాబాద్ పట్టణంలోని ఆనంతారం రోడ్డులో నిర్మిస్తున్న నూతన మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణ పనులను బుధవారం పరిశీలించి త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచనలు చేసిన ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, డి ఇ ఉపేందర్, 18వ వార్డు కౌన్సిలర్ ఎడ్ల వేణుమాధవ్, బానోత్ రవికుమార్ , జెర్రిపోతుల వెంకన్న , మంగళంపెల్లి కన్నా, డౌలాగర్ శంకర్, అంబాల శివకుమార్, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# మనసున్న మారాజు మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి



### 10వ,తరగతి విద్యార్థులకు అల్పాహారం అందజేత

కేసముద్రం,నవంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం, కల్వల గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో 10వ,తరగతి చదువుతున్న విద్యార్థులకు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి 100 రోజుల పాటు సాయంత్రం అల్పాహారం అందిస్తూ తన దాతృత్వాన్ని చాటుకున్నారు.10వ, తరగతి వార్షిక పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రభుత్వ ఆదేశానుసారం పాఠశాలలో విద్యార్థులకు సాయంత్రం సమయంలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. విషయాన్ని మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డికి తెలియజేయగా వెంటనే స్పందించిన మార్కెట్ చైర్మన్ ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న విద్యార్థులు ఆకలి బాధతో అలమటించకుండా ఉండేందుకు 10వ, తరగతి వార్షిక పరీక్షలు పూర్తి అయ్యేంతవరకు ప్రతిరోజు సాయంత్రం సమయంలో విద్యార్థులకు అల్పాహారం అందిస్తానని ప్రకటించి బుధవారం నుండే విద్యార్థులకు అల్పాహారం అందజేయడం పట్ల విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డిని మనసున్న మారాజు అని కొనియాడారు. కల్వల గ్రామ సర్పంచిగా పదవీ బాధ్యతలు నిర్వహించిన గంట సంజీవరెడ్డి గత సంవత్సరం సైతం విద్యార్థులకు అల్పాహారం అందజేసి ప్రజల మన్ననలు పొందారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రణాళిక బద్దంగా చదివి వార్షిక పరీక్షలలో అగ్రశ్రేణి ఫలితాలు సాధించి కల్వల గ్రామానికి, పాఠశాలకు, తల్లిదండ్రులకు చక్కని పేరు తేవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంట అశోక్ రెడ్డి,గండి శ్రీనివాస్, గంట బాల కృష్ణారెడ్డి,పెదగాని రవి తో పాటు పలువురు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో కేజీబీవీ ఎదుట నిరసన

కేసముద్రం,నవంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల కేజీబీవీ పాఠశాల ఎదుట ఇంచార్జీ ప్రిన్సిపాల్ అరుణ ఆధ్వర్యంలో తమ సమస్యలు పరిష్కరించా లని కేజీబీవీ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు.రాష్ట్ర శాఖ పిలుపు మేరకు దశల వారిగా జరిగే పోరాటంలో బాగంగా నిరసన కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ.. దశాబ్ద కాలంగా ప్రభుత్వాలు వెట్టిచాకిరి చేయిస్తూ శ్రమదోపిడికి గురి చేస్తున్నారన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని,హెల్త్ కార్డ్ మంజూరు చేయాలని ,కేర్ టేకర్ ను నియమించాలని, ఉపాధ్యాయులపై ఒత్తిడి తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు



# రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తిరుపతిరెడ్డి



తొర్రూరు నవంబర్27 మేజర్న్యూస్ (సూర్య)రైతును రాజు చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని మడిపల్లి గ్రామంలో పిఏసిఎస్,ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని టిపిసిసి మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామసహాయం కిషోర్ రెడ్డి లతో కలిసి తిరుపతిరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యం అమ్మి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని తెలిపారు.రైతును రాజు చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, రైతుల బాగు కోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని,వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం రూ.500 రూపాయల బోనస్ ఇస్తుందని తెలిపారు. రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని,రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు.రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య ,వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు వెన్నం సోమిరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి కంచర్ల, వెంకటాచారి,సంధ్యారాణి, కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, తూనం శ్రావణ్ కుమార్, నరసింహారెడ్డి,నలుగురి రామలింగం, వెంకట్ రెడ్డి, సాగర్, ఏపిఎం సంజీవరావు,ఏఈఓ ఆమని, సొసైటీ డైరెక్టర్ పాపిరెడ్డి,ఎఫ్ఈసి చైర్ పర్సన్ లక్ష్మి, ఐకెపి సీఈవో విక్రమ్, సిసి వెంకటయ్య, నోడల్ ఆఫీసర్ ఆనంద్ బాబు,వెలుగు సంతోష్, సెంటర్ ఇంచార్జ్ లు అనిల్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గొల్ల కురుమల హక్కుల సాధనకై పోరాటం



## డిసెంబర్ 9న ప్రజాభవన్ ముట్టడి జయప్రదం చేయండి

### జిఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య

### జిఎంపిఎస్ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ జి శ్రీనివాస్‌కు వినతి

తొర్రూరు 27 నవంబర్ మేజర్ న్యూస్ (సూర్య)గొల్ల కురుమల హక్కుల సాధనకై డిసెంబర్ 9న గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా భవన్ ముట్టడి కార్యక్రమాన్ని గొర్ల పెంపకం దారులు, గొల్ల కురుమలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం (జిఎంపిఎస్) జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య పిలుపునిచ్చారు. బుధవారం తొర్రూరు మండల కమిటీ అధ్యక్షులు ఎద్దు ఐలయ్య ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ జి శ్రీనివాస్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం తీసుకున్న తహసిల్దార్ జి శ్రీనివాస్ మాట్లాడుతూ మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి చేరవేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కొమ్మనబోయిన యాకయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గొల్ల కురుమలను మోసం చేస్తుందని, ఎన్నికల ముందు బిసి డిక్లరేషన్ లో గొల్ల కురుమలకు గత ప్రభుత్వం గొర్రెలను ఇస్తానని గొల్ల కురుమలను మోసం చేసిందని వాటికి బదులుగా రెండు లక్షల రూపాయలతో గొర్రెలకు బదులుగా నగదు బదిలీ చేస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. హామీ ఇచ్చి కూడా సంవత్సరం గడుస్తున్నప్పటికీ గొల్ల కురుమల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం ఎలాంటి ముందుచూపుగా లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గొర్రెలకు నట్టల మందులు, వెటర్నరీ హాస్పటల్లకు సరిగా మందులు సరఫరా చేయడం లేదని దానివల్ల ప్రైవేట్ వైద్యం మీద గొల్ల కురుమలు ఆధార పడాల్సి వస్తుందని.. దానివల్ల వేలాది రూపాయలు నష్టపోతున్నారన్నారు. 50 సంవత్సరాలు నిండిన గొల్ల కురుమలకు ఐదువేల రూపాయల పింఛన్ ఇవ్వాలని, రాష్ట్రంలో ఉన్న అన్ని గొర్రెలకు మేకలకు ప్రభుత్వమే ఉచితంగా ఇన్సూరెన్స్ చేయించాలని వారి సందర్భంగా డిమాండ్ చేశారు. గ్రామాలలో కుక్కల బెడద ఎక్కువైందని... కుక్కల బెడదతో గొల్ల కురుమలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కుక్కలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, కుక్కల దాడిలో చనిపోయిన గొర్రె కాపరుల కుటుంబాలకు ప్రభుత్వమే ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చి కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని లేనియెడల గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి కూడా పడుతుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం నాయకులు చేను రామకృష్ణ, సర్వి నాగరాజు, పెద్దబోయిన శ్రీను, కావటి అరవింద్, బి.మురళి, తదితరులు పాల్గొన్నారు.

# గొల్ల కురుమలను విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



## ఎన్నికల ముందు గొల్ల కురుమలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

### జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్

కేసముద్రం,నవంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య):గొల్ల కురుమలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తుందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్ అన్నారు. బుధవారం జిఎంపిఎస్ కేసముద్రం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కార్యాలయం లో ఆర్ఐ సౌజన్య కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. అనంతరం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బొల్లం అశోక్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం గొల్ల కురుమలను మోసం చేస్తుందని,ఎన్నికల ముందు బిసి డిక్లరేషన్ లో గొల్ల,కురుమలకు గత ప్రభుత్వం గొర్రెలను ఇస్తానని గొల్ల కురుమలను మోసం చేసిందని,వాటికి బదులుగా రెండు లక్షల రూపాయలతో గొర్రెలకు బదులుగా నగదు బదిలీ చేస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని అన్నారు.హామీ ఇచ్చి సంవత్సరం గడుస్తున్నప్పటికీ గొల్ల కురుమల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం ఎలాంటి ముందుచూపుగా లేదని బొల్లం అశోక్ ఆవేదన వ్యక్తం చేశారు.గొర్రెలకు నట్టల మందులు,వెటర్నరీ హాస్పటల్లకు సరిగా మందులు సరఫరా చేయడం లేదని దానివల్ల ప్రైవేట్ వైద్యం మీద గొల్ల కురుమల ఆధార పడాల్సిన అవసరం వచ్చిందని, ఫలితంగా వేలాది రూపాయలు నష్టపోతున్నారని ఆయన అన్నారు.50 సంవత్సరా లు నిండిన గొల్ల కురుమలకు రూ.5 వేల పింఛన్ ఇవ్వాలని, రాష్ట్రంలో ఉన్న అన్ని గొర్రెలకు మేకలకు ప్రభుత్వమే ఉచితంగా ఇన్సూరెన్స్ చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామాలలో కుక్కల బెడద ఎక్కువైందని వాటిని ప్రభుత్వం నివారించాలని, కుక్కల దాడిలో చనిపోయిన గొర్రె కాపరుల కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని,ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాల ని లేనియెడల గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి సైతం పడుతుందని ఈ సందర్భంగా బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని హెచ్చరించా రు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కన్నెబోయిన రామకృష్ణ, కార్యదర్శి తండా మహేష్, బట్టు నాగేశ్వర్ రావు, నూకల లింగస్వామి, వెంకన్న,కొమురయ్య,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జేసీ ని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



బయ్యారం నవంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా, జాయింట్ కలెక్టర్ కే వీర బ్రహ్మచారీ ని బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి , ఇల్లందు మార్కెట్ యార్డ్ కమిటీ వైస్ చైర్మన్ బిజ్జా వెంకటేశ్వర్లు పూలబుకే అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు... ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ వరి ధాన్య కొనుగోలు కేంద్రాలల్లో గన్నీ బాగ్స్ కొరత లారీ ట్రాన్స్ పోర్ట్ కొరత లేకుండా చూడాలని కోరారు.పై విషయాలపై స్పందిస్తూ అలాంటి సమస్యలకు తావు లేకుండా చేస్తామని తెలిపారు.

## స్కౌటింగ్ తో విద్యార్థుల్లో క్రమశిక్షణ

### డీఈవో రవీందర్ రెడ్డి



కేసముద్రం,నవంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారిగా ఇటీవల నియమితులైన డాక్టర్ రవీందర్ రెడ్డి ని బుధవారం డీఈఓ కార్యాలయంలో సత్యనారాయణ వట్నాల మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. స్కౌటింగ్ ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణతో పాటు సేవా గుణం,దేశభక్తి పెంపొందుతుందని అన్నారు.జిల్లాలో పాఠశాలల్లో వున్న స్కౌట్ యూనిట్ల వివరాలు అడిగి తెలుసుకొని,స్కౌట్ ఉద్యమం అభివృద్ధి చేయుటకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ మందుల శ్రీరాములు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ



శాయంపేట,నవంబర్ 27,( సూర్య న్యూస్) : మండలంలోని సూర్య నాయక్ తండా కు చెందిన లావుడ్య నాజమ్మ కొద్ది రోజుల క్రితం ద్విచక్ర వాహనం ఢీకొని మృతి చెందడంతో బుధవారం తీన్మార్ మల్లన్న టీం అధ్యక్షులు తీన్మార్ జయ్ మృతురాలి ఇంటికి వెళ్లి నాజమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా జయ్ మాట్లాడుతూ నాజమ్మ కుటుంబానికి ఏ ఆపద వచ్చినా తాను ముందుండి పరిష్కరిస్తానని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఆయన వెంట గ్రామ యువజన నాయకులు భూక్య భాస్కర్, జరుపుల రాజు, అమిత్, దేవేందర్, లౌడియా విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంప్లాయిస్ సంఘ నుండి మజ్దూర్ యూనియన్ లో చేరిక



కాజీపేట నవంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య) ఎలక్ట్రిక్ లోకో షెడ్ కాజీపేటలో ఎంప్లాయిస్ సంగ్ నుండి మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ కామ్రేడ్ డాక్టర్ శంకర్రావు, జోనల్ ప్రెసిడెంట్ కామ్రేడ్ కాల్వ శ్రీనివాస్, డివిజనల్ ప్రెసిడెంట్ కామ్రేడ్ కాజాబాబ, డివిజనల్ సెక్రెటరీ రవీందర్, బ్రాంచ్ సెక్రటరీ సదానందం, చైర్మన్ ఇబ్రహీం సమక్షంలో మజ్దూర్ యూనియన్ నిర్వహించే కార్యకలాపాలకు ఆకర్షితులై కార్మికులకు వెన్ను దండుగా ఉండే మజ్దూర్ యూనియన్ లో మేం సైతం అంటూ ఈ ఎల్ ఎస్ ఎంప్లాయిస్ సంగ్ నుండి మజ్దూర్ యూనియన్ లో చేరారు. చేరిన వారిలో మహేష్ మాజీ వైస్ చైర్మన్, పంగ రవి మాజీ అసిస్టెంట్ సెక్రటరీ, మోతిలాల్ మాజీ వైస్ చైర్మన్,స్వర్ణ కుమారి మాజీ ట్రెజరర్ ఆక్టివ్ మెంబర్స్ వి. ప్రభాకర్, ఎన్. మనోహర్, వి.రమేష్, వి . రవీందర్, బొబ్బూరి శ్రీధర్, లాలి రాజ్ కుమార్, ఎన్. రమేష్, కే. రాజు, పద్మ, తదితరులు చేరారు.

## గుర్తింపు సంఘం ఎన్నికలలో మజ్దూర్ యూనియన్ హవా



కాజీపేట నవంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య) కాజిపేట్ లోని ఎలక్ట్రిక్ లోకో షెడ్ లోని ఈ ఎల్ ఎస్ బ్రాంచ్ ఆధ్వర్యంలో నాయిని సదానందం అధ్యక్షతన నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీ కామ్రేడ్ డాక్టర్ శంకర్రావు ముఖ్య అతిథిగా హాజరై ట్రేడ్ యూనియన్ ఎన్నికల ప్రచారం చేసినారు. (ఈ ఎల్ ఎస్) ఎలక్ట్రిక్ లోకో షెడ్ కార్మికులతో డిసెంబర్ 4, 5, 6, తేదీలలో జరిగే ట్రేడ్ యూనియన్ ఎన్నికలలో మీరు జెండా గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోనల్ ప్రెసిడెంట్ కామ్రేడ్ కాల్వ శ్రీనివాస్, డివిజనల్ ప్రెసిడెంట్ కామ్రేడ్ ఖాజా బాబా, డివిజనల్ సెక్రెటరీ కామ్రేడ్ పిల్లలమర్రి రవీందర్, సిసిఎస్ ఎండి కామ్రేడ్ చిల్కు స్వామి, సిసిఎస్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ యాదవ్, డివిజనల్ ట్రెజరర్ నరసింహారెడ్డి, ఎడిఎస్ మేడం నాగమణి, ఈ ఎల్ ఎస్ బ్రాంచ్ చైర్మన్ ఎండి ఇబ్రహీం, సెక్రటరీ నాయని సదానందం, కాజీపేట లోని అన్ని బ్రాంచీల చైర్మన్ సెక్రటరీలు, ఆఫీస్ బేరర్స్, వర్కింగ్ కమిటీ మెంబర్స్, యూత్ కమిటీ మెంబర్స్,ఉమెన్ కమిటీ మెంబర్స్, సూపర్వైజర్స్, కార్మికులు, మరియు మహిళా కార్మికులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాధితుడికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం



### ఏరుకొండ పవన్ కుమార్ గౌడ్ ప్రైవేట్ హాస్టల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు.

హసన్పర్తి, నవంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య). హన్మకొండ హంటర్ రోడ్ లోని ఎస్ ఆర్ఆర్ బాయ్స్ హాస్టల్ యజమాని రవీందర్ కుమారుడు కిడ్నీ ఇన్ఫెక్షన్ వలన ఆపరేషన్ చెయ్యడానికి డబ్బులకు ఇబ్బంది పడుతున్నాడు. హాస్పిటల్ ఖర్చుల కోసం నగరంలోని ప్రవేట్ హాస్టల్ సభ్యుల తరుపున బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, పొలిటికల్ వైబ్స్ టివి సీఈఓ పుప్పాల రజనీకాంత్ ఆధ్వర్యంలో లక్ష రూపాయలు ఆర్థిక సహాయంను బుధవారం అందజేసినట్లు ప్రైవేట్ హాస్టల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఏరుకొండ పవన్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏరుకొండ పవన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. రవీందర్ హంటర్ రోడ్ లో ఒక చిన్న ప్రవేట్ బాయ్స్ హాస్టల్ పెట్టుకొని జీవనం గడుపుతుండగా అతని కుమారునికి గతంలో కిడ్నీ ఆపరేషన్ కు 4 లక్షల రూపాయలు ఖర్చు అయ్యిందని, ఇప్పుడు మరొక ఆపరేషన్ అవసరం ఉండగా దానికి 3 లక్షల ఖర్చు అవుతుందని తెలియజేయగా నగరంలోని ప్రైవేట్ హాస్టల్ సభ్యుల ద్వారా రూ. 90,000/- ఆర్థిక సహాయం, కూడా మాజీ చైర్మన్, మాస్టర్జీ విద్య సంస్థల చైర్మన్ సంఘంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ గారు రూ. 10,000/- ఆర్థిక సహాయం తో మొత్తం రూ. ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచగిరి రతన్ కుమార్, గొర్రె కృష్ణ, కురిమిళ్ల శ్రీనివాస్, కూడికండ్ల భాస్కర్, మధుసూదన్ రాజ్, మనోహర్, బోయిన చంద్రమౌళి, చిరంజీవి, మోడం కవిత, రోజా, లక్ష్మి యాదవ్, దివ్య పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## యువత మాదక ద్రవ్యాలకు బాని సై జీవితాలను నాశనం చేసుకోవద్దు

### ఎక్సైజ్ మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

### ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీడీవో ఆంజనేయులు

పరకాల రూరల్ నవంబర్ 27 మేజర్ న్యూస్: యువత మాదక ద్రవ్యాలకు బానిసై జీవితాలు నాశనం చేసుకో వద్దని పరకాల పట్టణ కేంద్రంలోఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాల లో కళాశాల ప్రిన్సిపాల్ సంపత్ కుమార్ అధ్యక్షతన అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు. మున్సిపల్ ఇన్చార్జి కమిషనర్ సుష్మ. ఎక్సైజ్ ఎస్సై సులోచన. ఎస్సై శివకృష్ణ. హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు తీసుకుంటుందని మరి ముఖ్యంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకుని పరకాల నియోజకవర్గం లో విరివిగా ప్రచారం చేస్తున్నారని విద్యార్థులు చెడు సావాసాలతో మాదక ద్రవ్యాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. చిన్న వయసులో విధ్యార్థులు చదువు మీద దృష్టి పెట్టి ఉన్నత స్థాయికి




ఎదిగి భవిష్యత్ కు బంగారు బాటలు వేసుకుని కన్న తల్లి తండ్రులకు చదువు నేర్పిన ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని హితవు పలికారు.మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే 1908 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయవచ్చని ఎక్సైజ్ సులోచన తెలిపారు . ఈ కార్యక్రమంలో మాదక ద్రవ్యాల నిర్మూలన కమిటీ సభ్యులు పద్మ, మండలంలోని గ్రామాల పంచాయతీ కార్యదర్శులుయన్ యస్ యస్ ప్రోగ్రాం ఆఫీసర్ సర్దార్, కళాశాల లెక్చరర్లు మాధవి, లత, రవీందర్, వీర్యా, ప్రసాద్, మహిపాల్ రెడ్డి, కృష్ణ మోహన్, సునీల్ కుమార్, రాజు విధ్యార్థులు పాల్గొన్నారు. .

## సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ సెక్రెటరీ శంకర్ రావును మర్యాదపూర్వకంగా కలసి పూలమాలలు వేసి శాలువాతో సన్మానం చేసిన కాజిపేట్ నాయకులు

కాజీపేట నవంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మాజీ ఛీప్ విప్ హన్మకొండ జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆదేశాల మేరకు 47వ డివిజన్ %+ఔవీజ% కార్పొరేటర్ సంకు నర్సింగ్ ఆధ్వర్యంలో సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఎన్నికల ప్రచారనికి విచ్చేసిన సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ సెక్రటరీ శంకర్రావుని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువాతో సన్మానించడం జరిగింది. అనంతరం కార్పొరేటర్ సంకు నర్సింగ్ రావు, %దీ=ూ% రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేష్ మాట్లాడుతూ రైల్వే ఎన్నికలలో మజ్దూర్ యూనియన్ కార్మికులకు ఎంతో సేవ చేస్తూ కార్మికుల కష్టనష్టాల్లో ముందు ఉంటూ అలాగే రైల్వే కార్మికుల సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాడుతూ ముందుంటుందని, అందుకని మా యొక్క పూర్తి మద్దతు మజ్దూర్ యూనియన్ నాయకులకు ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పూర్తి మద్దతు తెలియజేశారని, అలాగే కాజీపేట ను డివిజన్ చేయడానికి కృషి చేయాలని, కాజీపేట చిరకాల కోరిక కోచ్ ఫ్యాక్టరీ అని, అలాగే కాజీపేటకు పూర్వ వైభవం తేవాలని మజ్దూర్ యూనియన్ కు బి.ఆర్.యస్ పార్టీ తరపున పూర్తి మద్దతు



ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ అర్బన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్, 47వ డివిజన్ అధ్యక్షులు దువ్వ కనకరాజ్, ఎండి అఫ్జల్, కోంఢ్ర శంకర్, ఎండి హుస్సేన్, దువ్వ నరేష్, ఎండి యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# నడికూడ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ





**జిల్లా డిఎంహెచ్వో అప్పయ్య.**

పరకాల రూరల్ నవంబర్ 27 మేజర్ న్యూస్: నడికుడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లం అప్పయ్య ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అనంతరం రికార్డ్ లు పరిశీలించి వైద్య అధికారులు ప్రతి రోజు ప్రజలకు అందుబాటులో వుండాలని.ఓ. పి పెషేంట్ లకు ప్రతిరోజు బి పి మరియు దయాభేటీస్ టెస్ట్ లు చేయాలి అన్నారు. లింగ వివక్ష పై ప్రజలను చైతన్యం చేయాలని తగు సూచనలు ఇచ్చారు. స్థానిక పాఠశాలలలో గ్రామపంచాయతీలో ఆడపిల్లలపై జరుగుతున్న సాంఘిక అసమానతలను అరికట్టే అందుకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. ప్రజలు వ్యాధి బారిన పడినప్పుడు వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలని అన్నారు. తప్పనిసరి పరిస్థితులలో రాయపర్తి పి హెచ్ సి గాని, పరకాల సివిల్ హాస్పిటల్ లు గాని వెళ్లి వైద్యం చేయించుకోవాలని తగు సూచనలు ఇచ్చారు. ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా వచ్చిన జిల్లా డీఎంహెచ్వో అప్పయ్య కు స్థానిక పల్లె దావఖాన డాక్టర్ సిరికొండ అనూహ్య పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓరుగంటి కవిత మృతదేహానికి నివాళులర్పించిన మెపా రాష్ట్ర కమిటీ



దుగ్గొండి నవంబర్ 27( మేజర్ న్యూస్) :మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన ఓరుగంటి కవిత గత రెండు సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మంగళవారం నాడు మృతి చెందింది. ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి ముదిరాజ్ లతో పాటు స్థానిక ముదిరాజ్ బంధువులందరూ ఓరుగంటి కవిత మృత దేహానికి నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం మెపా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో కడు పేదరికంలో దీనస్థితిలో ముదిరాజ్ లే ఉన్నారని అన్నారు.ఇలాంటి కుటుంబాలను అటు ప్రభుత్వాలు ఇటు ముదిరాజ్ సంఘ పెద్దలు, బంధువులు ఆదుకోవాలని వారి కుటుంబ సభ్యులకు తోచిన సహాయాన్ని అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాచినపల్లి గ్రామ ముదిరాజ్ పెద్దలు ఓరుగంటి తిరుపతి, కుమారస్వామి,బండారి రాము,అశోక్,రాసమల్ల శ్రీకాంత్,బొల్ల రమేష్,వనమాస సమ్మయ్య ,బండారు యుగేందర్,ప్రకాష్, సతీష్, బోల్ల రవి, నర్సింహారాములు, కుమారస్వామి,విష్ణు, నాగరాజు, బండారి కొమురయ్య, సరిత, మంజుల, రమ, పద్మ, పూలమ్మ, అరుణ, సుగుణ ,దేవేందర్,రమేష్, వేణు,నవీన్,సుభాష్,బండారి స్వాంబయ్య,రాజేందర్ లతో గ్రామస్తులు పాల్గొని నివాళులు అర్పించారు.

# వరంగల్ శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని చీర సారే అందజేసిన తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జేఏసీ బృందం





కాజీపేట నవంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య) రైల్వే వ్యాగన్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ మరియు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టుటకు శంకుస్థాపన చేయడానికి మన భారతదేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ వరంగల్ కు విచ్చేసినప్పుడు మన ఓరుగల్లు శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని, పూజలు నిర్వహించిన తదనంతరం ప్రజాసభ వేదిక ద్వారా వర్చువల్గా కాజీపేట రైల్వే వ్యాగన్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ శంకుస్థాపన చేయడం జరిగింది. వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రజల 40 సంవత్సరాల ఆకాంక్ష అయిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కావాలనే ప్రత్యేక పోరాటంలో తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ %జీూజ% చేసి కీలకపాత్ర పోషించి పోరాటాలు, నిరాహార దీక్షలు, నిరసనలు, చేయడంపై మన భద్రకాళి అమ్మవారి ఆశీర్వచనాలతో అమ్మవారే మన దేశ ప్రధానమంత్రిని రప్పించి శంకుస్థాపన చేయించడానికి పునుకుందనే భావిస్తూ... మనకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ప్రకటన చేసే విధంగా భద్రకాళి అమ్మవారు కరుణాకటాక్షాలతో జరిగిందని ఆశిస్తూ... భద్రకాళి అమ్మవారికి చీర సారె సమర్పించి తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ బృందం అమ్మవారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా రాబోయే రోజుల్లో రైల్వే వ్యాఘన్ మ్యానుఫ్యాక్చురింగ్ యూనిట్ మరియు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనులు ఎలాంటి ఆటంకాలు జరుగకుండా ఉండాలని, అదే విదంగా కాజీపేట రైల్వే డివిజన్ కోసం రైల్వే అధికారులు త్వరగతిగా డి.పి.ఆర్ సిద్ధం చేసి రైల్వే శాఖకు పంపిస్తారని ఆకాంక్షిస్తూ... శ్రీ భద్రకాళి అమ్మవారిని వేడుకోవడం జరిగింది. అని తెలియజేస్తూ అమ్మవారి ఆశీర్వచనాలు పొందడం జరిగిందని జేఏసీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జె.ఏ. సి బృందం సభ్యులు కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్, చైర్మన్ కోండ్ర నర్సింగరావు, కో,కన్వీనర్లు జి. భాస్కర్, అనుమాల శ్రీనివాస్, డి. రవీందర్, ఎమ్. మహేష్, పి. రమేష్, బిజ్జ శివ ప్రసాద్, వైస్ చైర్మన్లు గుఱ్ఱపు సుధాకర్ రావు, బి. మాధవరావు, సంపత్, వి రవీందర్, నాగపురి రాజయ్య, పోలు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణి స్త్రీలు ఆరోగ్యం పై జాగ్రత్తలు పాటించాలి



మహబూబాబాద్,నవంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య):- మహబూబాబాద్ పట్టణంలోనిహకృష్ణ కాలనీ సబ్ సెంటర్, ఇందిరా నగర్ కాలనీ సెంటర్ ను బుధవారం సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్ పర్యవేక్షించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణి స్త్రీలను వెంటనే రిజిస్టర్ చేసుకొని మొదటి మోతాదు టీకాను ఇవ్వాలని తెలిపినారు. బ్యాలెన్స్ డైట్ తీసుకోవాలని, గర్భవతి అయినా దగ్గర నుండి ఆకుకూరలు పాలు, పండ్లు తగు మోతాదులో తీసుకోవాలని, వైద్యాధికారి ని సంప్రదించి హెల్త్ చెకప్స్ చేయించుకోవాలని తెలిపినారు. ఆ తరువాత గవర్నమెంట్ మెటర్నటీ హాస్పిటల్ చెకప్స్ చేయించుకోవాలని అన్నారు. నార్మల్ డెలివరీ అయ్యేటట్లు ఎక్సర్ సైజులు చేయించాలని, తల్లులకు కోరేది పిల్లలకు ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలని తల్లులు పౌష్టిక ఆహారం తీసుకోవాలని తెలిపినారు. సమయానికి పిల్లలకు టీకాలు వేయించాలని కోరారు.ఈ కార్యక్రమం లో సిహెచ్ఓ రవీందర్, డిపిఎమ్ఓ వాలియా, పిడి ఎంఓ నర్మద, ఏఎన్ఎం భవిత, అంగన్వాడి టీచర్ మాధవి, ఆశ వర్కర్ మంగమ్మ, సరిత ఆయా తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్యను కలిసిన పెద్ద వంగర మండల వికలాంగుల కార్యదర్శి



పెద్ద వంగర నవంబర్ సూర్య 27 మేజర్ న్యూస్ హైదరాబాదులో జరిగిన వికలాంగుల అలాయి బలాయి కార్యక్రమంలో వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య కలిసి వికలాంగుల సమస్యలను పరిష్కరించాలని వీరయ్య కోరనైన ది వికలాంగుల యొక్క డిమాండ్స్ వికలాంగులకు ఉచిత ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలి ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలి వికలాంగులకు బ్యాక్ లాగ్ పోస్టులను నియమించాలి వికలాంగులకు అతి త్వరలో 6000 పెన్షన్ రూపాయలను పంపిణీ చేయాలి వికలాంగులకు సదరం సర్టిఫికెట్ లేని వారికి ప్రతినెల క్యాంపులు నిర్వహించాలి అని ఈ కార్యక్రమంలో పెద్ద వంగర మండలం వికలాంగుల విభాగం సోషల్ మీడియా జలగం ప్రభాకర్ మరియు కార్యదర్శి ఈదురు సత్యనారాయణ పాల్గొనడం జరిగింది

# తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సన్మాన సభ



మహబూబాబాద్,నవంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య):-ఏఐసీసీ ఆదివాసి వైస్ చైర్మన్, టీపీసీసీ ఆదివాసిహొ కాంగ్రెస్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ ఆదేశాల మేరకు టిపిసిసి రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్ నాయక్, మహబూబాబాద్ జిల్లా ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ బోడ రవికుమార్ నాయక్ లు మాట్లాడుతూ 29 నవంబర్ 2024 ఉదయం 11 గంటలకు గాంధీ భవన్లో నూతనంగా ఎన్నికైన టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమము కలదని. కావున జిల్లాలోని అన్ని మండలాల ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు తప్పకుండా సకాలంలో హాజరై ఈ సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కూడా తెలంగాణ ప్రాంతానికి చెందిన బడుగు బలహీన వర్గాలకు చెందిన బీసీ బిడ్డలగు, వి హనుమంతరావు, కే.కేశవరావు, పొన్నాల లక్ష్మయ్య,హొడి శ్రీనివాస్ లకు పిసిసి అధ్యక్షులుగా నియమించి గౌరవించి, బీసీ వర్గాలకు పెద్దపీట వేశారు, కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన కార్యకర్తకు పదవుల ఇచ్చి గౌరవిస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదని,హొతెలంగాణలోని ఎస్సీ ఎస్టీ, బిసి మైనారిటీల అభివృద్ధి, సంక్షేమం, అది కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే జరుగుతుందిహొనడంలో ఎలాంటి సందేహం లేదని అన్నారు. జిల్లాలోని అన్ని మండలాల ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు పట్టణ చైర్మన్ వైస్ చైర్మన్లు సకాలంలో పాల్గొని ఈ సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మరోసారి గిరిజన ప్రతినిధులను హాజరై సన్మాన సభను విజయవంతం చేయాలని కోరారు .

## విత్తనాల కొనుగోలులో రైతులు జాగ్రత్తలు పాటించాలి

**- దంతాలపల్లి మండల వ్యవసాయ అధికారి పి.వాహిని**



దంతాలపల్లి నవంబర్27 (సూర్య మేజర్ న్యూస్) విత్తనాల కొనుగోలులో రైతులు తప్పకుండా జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి దీక్షిత్ కుమార్ అన్నారు బుధవారం ఒక పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడితు అతీకృత( లైసెన్సుడు) డీలర్స్ వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి అన్నారు.,గ్రామాలలో ఎవరైనా విత్తనాలు తీసుకువచ్చి అనాథరైజ్డ్ గా విక్రయిస్తే అటువంటి వారి దగ్గర రైతులు విత్తనాలను తీసుకోకూడదని,గ్రామాలలో తిరిగి ఎవరైనా అనాథరైజుడ్ గా విత్తన విక్రయాలు జరిపితే వెంటనే వ్యవసాయ శాఖ వారికి సమాచారం అందజేయాలి,విత్తనాలు కొనుగోలు చేసిన తర్వాత షాపులో కచ్చితంగా రసీదుచిట్టి తీసుకొని,దానిమీద ఉన్న కంపెనీ పేరు, రకము,లాట్ నెంబరు తదితర వివరాలను సరి చూసుకోవాలి,అట్టి రసీదులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలిని రైతు సోదరులకు సూచించారు ఈ ప్రకటనలో వ్యవసాయ విస్తరణ అధికారులు దీక్షిత్ కుమార్,ఉదయ్,శిరీష్ తదితరులు పాల్గొనను

# మిషన్ భగీరథ నీటి సరఫరాను పరిశీలించిన కేంద్ర బృందం



ధర్మసాగర్ నవంబర్ 27 (మేజర్ న్యూస్)బీ క్షేత్రస్థాయిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పలు కార్యక్రమాల పరిశీలనకు వచ్చిన కేంద్ర అధికారుల బృందం బుధవారం మిషన్ భగీరథ నీటి సరఫరా పై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధర్మసాగర్ రిజర్వాయర్ ను ఆనుకొని నిర్మించిన మిషన్ భగీరథ నీటి శుద్ధి కేంద్రాన్ని ఈరోజు పరిశీలించారు. 8 మంది సభ్యులున్న ఈ బృందం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందిస్తున్న పథకాలు క్షేత్రస్థాయిలో ఎంతవరకు అందుతున్నాయి అన్న అంశాలపై వారు వివిధ ప్రశ్నలసందిస్తున్నారు. ధర్మసాగర్ మండలం తాటికాయల గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధుల ద్వారా మంజూరు చేసిన పల్లె ప్రకృతి వనంను సందర్శించారు. ఎస్ హెచ్ జి గ్రూపు సభ్యులు వారి వారి కార్యక్రమాలు ఎలా నిర్వహించుకుంటున్నారో అనే విషయంపై సంబంధిత గ్రూప్ సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. తాటికాయల రైతు వేదికను సందర్శించి రైతులకు ఈ వేదిక ఎలా ఉపయోగపడుతుంది, ఈ రైతు వైదిక ద్వారా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించగలుగుతున్నారు అనే విషయాలను అరా తీశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బృందం బసంత్ నాథ్ సైన్, అంకిత వర్షిని, సుధీర్ యాదవ్, రంజిత్ సింగ్, రమేష్ డిస్వాల్, సీమా అగర్వాల్, అనామిక గుప్తా, పంకజ్ కుమార్ ఝ లతో పాటు స్థానిక ఎంపీడీవో అనిల్ కుమార్, ఎంపీఓ అఫ్జల్, ఏపీఎం అనిత, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఏపీవో సంపత్, మండల వ్యవసాయ అధికారి రాజేష్,అంగన్వాడి సూపర్వైజర్ ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీ రవిచంద్ర నిధులతో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన



ఇనుగుర్తి, నవంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య): రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర నిధులతో మంజూరు అయిన పది లక్షల సిసి రోడ్డు పనులకు బుధవారం వద్దిరాజు దేవేందర్ ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్ డిఈ రాంబాబు శంకుస్థాపన చేశారు.రోడ్డు నిర్మాణం పూర్తయితే ఇనుగుర్తి నుండి అన్నారంకు వెళ్లే వాహనదారులకు,ప్రయాణికులకు ఈ మార్గం సుఖమయం అవుతుంది.ఇనుగుర్తిలో పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం వద్దిరాజు రవిచంద్ర కృషి చేస్తున్నందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మెన్ దీకొండ వెంకన్న,ఏఈ మానస రెడ్డి,ఇనుగుర్తి మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి,బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బేతమళ్ళ చంద్రయ్య,ప్రధాన కార్యదర్శి గండు నాగన్న,ఉమ్మగాని మల్లయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రాల్లో దీక్షా దివస్



ధర్మసాగర్ నవంబర్ 27 (మేజర్ న్యూస్)బీ రాష్ట్ర వ్యాప్తంగా నవంబర్ 29 దీక్షా దివస్ కార్యక్రమంలో భాగంగా ప్రతి జిల్లా కేంద్రంలో కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాడికొండ రాజయ్య తెలిపారు. ధర్మసాగర్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం రావడానికి ముందు తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచ్చుడో అన్న విధంగా దీక్షా దివస్ ఉండిందని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజల్లోకి తీసుకుపోవడానికి అలాంటి దీక్షల్ని మరో మారు అన్ని జిల్లాల్లో చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈనెల 29 నుండి డిసెంబర్ 9వ తారీకు వరకు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు ఉంటాయని ఆయన తెలిపారు. ధర్మసాగర్ మండలంలోని అన్ని గ్రామాల్లో క్లస్టర్ వారిగా టిఆర్ఎస్ శ్రేణులు, ఉద్యమ నాయకులే ప్రధమంగా ఈ దీక్ష దివస్ లో పాల్గొనాలని ఆయన సూచించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో టిఆర్ఎస్ పార్టీ నాయకులు అంతా ఒకటే దీక్షా దివస్ ను విజయవంతం చేసేందుకై ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఉద్యమ జ్వాలను రగిలించే ఉద్దేశంతోనే వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు కర్రసోమిరెడ్డి, మండల కోఆర్డినేటర్ లాల్ మొహమ్మద్, నియోజకవర్గ అధికార ప్రతినిధి బొడ్డు ప్రభుదాస్, ధర్మసాగర్ మండల అధికారప్రతినిధి జోజి ,ధర్మసాగర్ సోషల్ మీడియా ఇన్చార్జి గుర్రాల రంజిత్, బాలరాజు, విజయ్, మాచర్ల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చెయ్యాలి

### - జిల్లా కోశాధికారి కొండ నాగ మల్లయ్య

### -ఘనంగా జరిగిన దంతాలపల్లి మండల మహాసభ




దంతాలపల్లి నవంబర్27(సూర్య మేజర్ న్యూస్) స్థానికంగా దంతాలపల్లి వెంకటేశ్వర గార్డెన్స్ లో టీఎస్ యుటిఎఫ్ దంతాలపల్లి మండల శాఖ అధ్యక్షులు కే యాకయ్య అధ్యక్షతన 9వ మండల మహాసభ నిర్వహించడం జరిగిందిఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి కొండ నాగమల్లయ్య మాట్లాడుతూ డిసెంబర్ 1న కొరివిలో నిర్వహించే టి యస్ యూ టి యఫ్ మహబూబాబాద్ జిల్లా మహాసభలను అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభలో తెలంగాణ విద్యా రంగ పరిస్థితులు, విద్యారంగా అభివృద్ధి కోసం, విద్యారంగా సమస్యల పరిష్కారానికి, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి మార్గాల మీద చర్చ భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ మహాసభకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి గారు, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావరవి గారు, రాష్ట్ర కార్యదర్శులు కే సోమశేఖర్, ఎస్ మల్లారెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నామ వెంకటేశ

## వధూవరులను ఆశీర్వదించిన పిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి



పరకాల రూరల్ నవంబర్ 27 మేజర్ న్యూస్: నడి కూడ మండల కేంద్రంలోని ముగ్రి రమ వారి కూతురి వివాహ వేడుకలలో పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య. కాంగ్రెస్ పార్టీ నడి కూడ మండల సమన్వయ కమిటీ సభ్యులు మలహలరావు. పాడి ప్రతాపరెడ్డి. గోల్కొండ సదానందం. రవీందర్. ఈర్ల చిన్ని. నీరటి రాములు. పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

## రక్షణ లోకల్ ఆటో వెల్ఫేర్ సొసైటీ కమిటీ ఎన్నిక అధ్యక్షులు గా మంగలపల్లి ప్రసాద్



తొర్రూరు నవంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య)రక్షణ లోకల్ ఆటో వెల్ఫేర్ సొసైటీ నూతన కమిటీ ఎన్నికలు బుధవారం తొర్రూరు పట్టణ కేంద్రంలో శాంతియుతంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా మంగలపల్లి ప్రసాద్, ఉపాధ్యక్షులుగా గొల్లపల్లి నరేష్,ప్రధాన కార్యదర్శిగా గుండల రంజిత్,కోశాధికారిగా వేల్పుల వెంకన్న, కార్యవర్గ సభ్యులుగా గద్దల సతీష్, ఎర్రబెల్లి అశోక్, ప్రవీణ్,గణేష్,మధుకర్, వెంకన్న లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఈ ఎన్నికలు సమగ్ర చర్చల తర్వాత సభ్యుల మధ్య ఏకాభిప్రాయంతో జరుపుకున్నామని, నూతన కమిటీ, రక్షణ లోకల్ ఆటో వెల్ఫేర్ సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

# ఆసరా పింఛన్లపై అక్రమాలను అరికట్టడానికి సెర్ఫ్ డైరెక్టర్ గోపాలరావు ఆకస్మిక తనిఖీ





శాయంపేట, నవంబర్ 27, ( సూర్య న్యూస్) : ఆసరా పింఛన్లలో చోటు చేసుకుంటున్న అక్రమాలను అరికట్టడానికి సెర్ఫ్ డైరెక్టర్ గోపాలరావు బుధవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయాలలో ఆసరా పింఛన్ల అక్విటేషన్ను పరిశీలించారు. లబ్ధిదారులు పింఛన్ల కోసం బయోమెట్రిక్ లో వేలిముద్రలు వేయకపోవడంతో పంచాయతీ కార్యదర్శి వేలిముద్ర ద్వారా పింఛన్లు పంపిణీ చేసినహాలబ్ధిదారుల నుండి అక్విటేషన్ లో సంతకాలను తీసుకోకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.హాఅనంతరం వేలు ముద్రలు వేయకుండా పింఛను తీసుకుంటున్న పింఛన్ లబ్ధిదారుల ఇళ్ల వద్దకు క్షేత్రస్థాయిలో వెళ్లి వివరాలు సేకరించారు. గ్రామపంచాయతీ వద్దకు వెళ్లి పెన్షన్ తీసుకుంటున్నారా అని అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ ను కుటుంబ సభ్యులు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. కొంతమంది లబ్ధిదారులకు ఫోన్ చేసి వివరాలు సేకరించారు. మంచంలో ఉండి లేవలేని స్థితిలో ఉన్న వారికి మాత్రమే పంచాయతీ కార్యదర్శి వేలిముద్ర వేసి కుటుంబ సభ్యులకు పెన్షన్ ఇవ్వాలని, ఆరోగ్యవంతులకు వారి వేలీ ముద్ర తోనే పెన్షన్ ఇవ్వాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఆసరా పింఛన్ల లబ్ధిదారులు మరణించినట్లయితే వారి పేరు తొలగించాలని సూచించారు. పింఛన్లలో అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ఆసరా పింఛన్ల ఏపీవో శ్రీనివాస స్వామి, ప్రాజెక్టు మేనేజర్ గోవర్ధన్, ఎంపీడీవో ఫణీచంద్ర, ఎంపీఓ రంజిత్ కుమార్, పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ పాల్గొన్నారు.

# పరకాల ప్రభుత్వ సివిల్ హాస్పిటల్‌ను అకస్మిక తనిఖీ





### ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య

పరకాల రూరల్ నవంబర్ 27 మేజర్ న్యూస్: పరకాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. సివిల్ ఆసుపత్రిలో ప్రజలకు అందుతున్న సేవల గురించి వివరాలు సేకరించి మెరుగైన సేవలు అందించాలని ఎన్సీడీ స్కానింగ్ క్యాంపు లలో గైనకాలజిస్ట్ మరియు జనరల్ ఫిజీషియన్ సేవలు అందించాలని బ్లడ్ బ్యాంకు మెరుగుపరచాలని అన్నారు.ప్రభుత్వం ప్రాథమిక వైద్యం విషయంలో చాలా కృతనిచయం తో ఉందని. వైద్య సిబ్బంది నిత్యం అప్రమత్తం తో ఉండి ఆరోగ్య సేవలు అందించాలి అన్నారు. అనంతరం రికార్డ్ లు పరిశీలించి ప్రతిరోజూ వైద్యులు ప్రజలకు అందుబాటులో వుండాలని.ఓ. పి పెషేంట్ లకు డైలీ బి పి మరియు దయాభేటీస్ టెస్ట్ లు చేయాలి అన్నారు. లింగ వివక్ష పై ప్రజలను చైతన్యం చేయాలని అన్నారు.ప్రజలు వ్యాధి బారిన పడినప్పుడు వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలని అన్నారు. తప్పనిసరి పరిస్థితులలో , పరకాల సివిల్ హాస్పిటల్ సందర్శించి చికిత్స పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్డాక్టర్ ఇక్తిధర్ అహ్మద్ స్థానిక సి హెచ్ సి సూపరిండెంట్ డాక్టర్ గౌతమ్చౌహన్ , మరియు సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు హనుమాన్ ప్రసాదం వితరణ



జఫర్ గడ్, నవంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహస్వామి గుట్ట క్రింద దాదాపు 15 లక్షల రూపాయలతో లాకావత్ రవికుమార్ నాయక్ ప్రతిష్టించిన అభయ ఆంజనేయ స్వామి ప్రసాదాన్ని బుధవారం విగ్రహ దాత మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల, గీతాంజలి ప్రైవేట్ పాఠశాల, కస్తూరిబా గాంధీ పాఠశాల తదితర పాఠశాలలో హనుమాన్ ప్రసాదాన్ని విద్యార్థిలకు అందించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు హనుమాన్ ప్రసాదాన్ని అందించిన లాకావత్ రవికుమార్ ను ఆయన కుటుంబ సభ్యులను అభినందించారు ఈ కార్యక్రమంలో లక్ష్మీనరసింహస్వామి ఆలయ పూజారి వెంకటాచార్యులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నెబోయిన బిక్షపతి, సిపిఎం నాయకులు రాపర్తి సోమయ్య, కాంగ్రెస్ నాయకులు తాటికాయల రాజేందర్, టిఆర్ఎస్ నాయకులు కాటా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శివకుమార్ కు డాక్టరేట్



హసన్పర్తి, నవంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య). హాసన్ పర్తి మండలం సిద్దాపురం గ్రామానికి చెందిన బోల్లపెల్లి శివకుమార్ కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ను ప్రధానం చేసింది. చరిత్ర విభాగంలో డాక్టర్ అవార్డును ప్రకటించారు. శివకుమార్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ప్రొఫెసర్ డాక్టర్ పి.రమేష్ పర్యవేక్షణలో 'అగ్రికల్చర్ ఇరిగేషన్ - ఆగ్రో బేసిక్ ఇండస్ట్రీస్ ఇన్ హైదరాబాద్ స్టేట్ 1863–1948 స్టడీ' అనే అంశంపై పరిశోధనలు జరిపి నివేదిక సమర్పించినందుకు ఉస్మానియా యూనివర్సిటీ పీహెచ్డీ పట్టా ప్రకటించారు. దీంతో పలువురు శివకుమార్ ను అభినందించారు.

## బాధిత కుటుంబానికి బియ్యం పంపిణీ



హసన్పర్తి, నవంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య).నగర పరిధిలోని 66వ డివిజన్ హసన్పర్తి ఇందిరాకాలనీకి చెందిన మేకలలచ్చమ్మ ఇటీవల మరణించారు. హసన్పర్తి మేకల వంశస్థులు బుధవారం బాధిత కుటుంబానికి వెళ్లి కుటుంబ సభ్యులని పరమార్శించి, 50కిలోల బియ్యం మేకలవారి వంశస్తులు అందించారు. ఈ సంతాప కార్యక్రమంలో మేకలవారి వంశస్తుల అధ్యక్షులు యుగేందర్, ప్రదాన కార్యదర్శి హరిశంకర్, ఉపాధ్యక్షులు శోభన్, కన్నయ్య, కార్యవర్గ సభ్యులు సిద్దార్థ, ప్రకాష్, కమలాకర్, సుకుమార్ తదితరులు పాల్గొని సంతాపం తెలిపారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్



వర్ధన్నపేట,27నవంబర్(మేజర్ న్యూస్ సూర్య):ఇటీవలే మృతి చెందిన మృతురాలి కుటుంబాన్ని వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్ పరామర్శించారు. వర్ధన్నపేట మండలంలోని కుమ్మరిగూడెం గ్రామానికి చెందిన నాంపెల్లి శేఖర్ తల్లి నాంపెల్లి యాదమ్మ కొద్ది రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ బుధవారం మృతురాలి స్వగృహానికి చేరుకొని మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి జడ సతీష్,నాయకులు మహమ్మద్ రఫీ,బూత్ అధ్యక్షులు చిర్ర రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న వారికి ఆర్థిక సహాయం

**బట్టు రమ కుటుంబానికి 5 వేలు అందజేత**

**ఇల్లందు మార్కెట్ కమిటీ సెక్రటరీ గారు ఎంతో మందికి అండగా నిలుస్తున్నాడు**

**నరేష్ సేవలు మరువలేనివి**

**బయ్యారం మిత్ర బృందానికి కృతజ్ఞతలు**

**కుటుంబ సభ్యులు**



బయ్యారం నవంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య):బయ్యారం మండల కేంద్రం స్థానిక గంగాబజారు లో నిరుపేద కుటుంబానికి చెందిన బట్టు రాందాస్ సతీమణి బట్టు రమ గత వారం రోజుల నుండి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుందని సోషల్ మీడియాలో పోస్ట్ రావడంతో వెంటనే స్పందించిన "బయ్యారం మిత్ర బృందం వ్యవస్థాపకులు తుడుం రాజేష్ " ఇతర వాట్సాప్ గ్రూపులలో షేర్ చేయడంతో ఆ పోస్ట్ ను చూసిన "ఇల్లందు మార్కెట్ కమిటీ సెక్రటరీ . నరేష్ గారు" మానవతా దృక్పథంతో స్పందించి ఈ రోజు వారి కుటుంబానికి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.... ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు తనవంతు బాధ్యతగా సహాయ సహకారాలు అందిస్తూ ఎంతో మందికి అండగా నిలుస్తున్నారని అందులో భాగమే బయ్యారం మండల కేంద్రానికి చెందిన బట్టు రాందాస్ సతీమణి బట్టు రమ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సిబ్బంది రంజిత్, మోహన్ రావు, మిత్ర బృందం వ్యవస్థాపకులు తుడుం రాజేష్, గంగా బజార్ వాసులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ స్ఫూర్తి ప్రతిబింబించేలా దీక్షా దివస్



**దీక్ష దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు**

**- బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి**

దేవరుప్పుల నవంబర్ 27 (మేజర్ న్యూస్ సూర్య):దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి బీఆర్ఎస్ కార్యకర్తపై ఉందని బీఆర్ఎస్ జనగామ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం ఆయా గ్రామాల పార్టీ ఇంచార్జ్ లతో నిర్వహించిన పత్రిక సమావేశంలో ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ తన ప్రాణాలకు తెగించి ప్రత్యేక తెలంగాణ సాధనే లక్ష్యంగా 2009 నవంబరు 29న ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన రోజు కాబట్టి 29వ తేదీనీ దీక్షా దివాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేసీఆర్ తెలంగాణ సమాజాన్ని ఐక్యం చేసిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో నింపాలని పిలుపునిచ్చారు. దేవరుప్పుల మండలం నుండి దాదాపు 300 నుంచి 500 బైక్ లతో శుక్రవారం జనగామ జిల్లా పార్టీ కార్యాలయం వరకు ర్యాలీగా బయలుదేరనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షులు బస్వ మల్లేశం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ ప్యాక్స్ డైరెక్టర్ నీలారపు వేణు యాదవ్ సీనియర్ నాయకులు ఆనంతోజు క్రిష్ణమూర్తి శీల తిరుమలేష్ రాజన్న నాయక్ గండిపెల్లి యాకయ్య మైదం జోగేశ్వర్ ఏరువ రైఫిల్ రెడ్డి దుబ్బాక రత్నాకర్ రెడ్డి చింత సోమయ్య ఇంటి మల్లారెడ్డి వంగ అర్జున్ కుతాటి నర్సింహులు కొండాజీ చింత సోమయ్య రాజన్న తిరుమలేష్ బస్వ వెంకన్న తాటిపెల్లి మహేష్ మేకపోతుల నర్సింహులు గడ్డం రాజు యువజన నాయకులు గుండె రమేష్ పానుగంటి క్రిష్ణ చింత పరుషరాములు ఉప్పుల సామ్రాట్ జోగు ప్రదీప్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టడం అభినందనీయం

**విక్రయించిన ధాన్యానికి 48 గంటలలోనే డబ్బులు జమ**

**500 బోనస్ నాలుగు రోజుల్లోనే**

**నా బ్యాంకు ఖాతాలో జమ అయింది**

**ప్రభుత్వం అందించిన బోనస్ ఎంతో ఉపశమనం**

**మహిళా రైతు పిన్నింటి నిర్మల**

**సన్న ధాన్యానికి రూ.25,600 బోనస్ రావడంతో**

**సంతోషం వ్యక్తం చేసిన మహిళా రైతు**

**కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు**

**తెలిపిన మహిళ రైతు పిన్నింటి నిర్మల**



వర్ధన్నపేట,27నవంబర్(మేజర్ న్యూస్ సూర్య):కాంగ్రెస్ ప్రభుత్వానికి,సీఎం రేవంత్ రెడ్డికి మహిళా రైతు పిన్నింటి నిర్మల కృతజ్ఞతలు తెలిపారు.దమ్మన్నపేట గ్రామానికి చెందిన మహిళా రైతు పిన్నింటి నిర్మల మాట్లాడుతూ వర్ధన్నపేట మండలంలోని వానకాలం (ఖరీఫ్) 2024–25 సీజన్లో,తమ పొలంలో కేఎన్ఎం -1638 సన్న వడ్ల రకానికి చెందిన వరిని 2 ఎకరాల 10 గుంటల విస్తీర్ణంలో సాగు చేయడం జరిగిందని,తమ పొలం నుండి మొత్తం 51.20 క్వింటాల సన్నధాన్యం వరి దిగుబడి వచ్చిందని,ఈ వరి తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రానికి విక్రయించడం జరిగిందని తెలిపారు.ప్రతి క్వింటాలకు కనిష్ట మద్దతు ధర ఎంఎస్పి రూ.2320 చొప్పున అమ్మిన ధాన్యం మొత్తానికి రూ. 1,18,784 లభించడం జరిగిందని, ఈ మొత్తాన్ని కొనుగోలు చేసిన 48 గంటలలోనే నా బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. అదనంగా ప్రభుత్వం ప్రకటించిన ప్రతి క్వింటా పైన రూ.500 బోనస్ను నాలుగు రోజుల్లో నా బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందని తెలిపారు. సన్నధాన్యానికి బోనస్ రూపంలో లభించిన మొత్తం రూ.25,600 లభించిందని అన్నారు.సన్న ధాన్యానికి ప్రతి రైతుకు కనిష్ట మద్దతు ధర రూ.2320, అదనంగా రూ.500 బోనస్ కలిపి రూ.2820 లభించడం మాలాంటి రైతులకి ఆర్థికంగా ఎంతగానో ఉపయోగకరంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు.ముఖ్యంగా,వ్యవసాయ ఖర్చులు,అనగా కూలీల ఖర్చులు,రసాయన పురుగు మందుల ధరలు, ఎరువుల ధరలు,ఇతర ఇన్పుట్ల ధరలు గణనీయంగా పెరుగుతున్న ఈ పరిస్థితుల్లో, ప్రభుత్వం అందించిన బోనస్ మాకు ఎంతో ఉపశమనం కలిగించిందని తెలిపారు.మా కుటుంబం తరపున ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని. రైతుల శ్రమను ఆదరించి, అదనపు బోనస్తో రైతుల ఆర్థిక స్థిరత్వానికి సహాయం చేసినందుకు ఎంతో సంతోషంగా ఉంది. ప్రభుత్వం ఈ విధంగా రైతుల సంక్షేమం కోసం చర్యలు చేపడుతుండడం అభినందనీయమని అన్నారు.

## మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయాలి

### మిద్దెపాక రవీందర్ మాస్ వ్యవస్థాపక అధ్యక్షులు



వర్దన్నపేట,నవంబర్27(మేజర్ న్యూస్ సూర్య)పార్టీలకు, సంఘాలకు అతీతంగా మాదిగ జాతిని ఒకే వేదిక మీదకు తీసుకురావాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన మాదిగల ఐక్య సంక్షేమ సంఘం (మాస్) రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయాలని సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్ పిలుపునిచ్చారు.బుధవారం వర్ధన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవీందర్ మాట్లాడుతూ డిసెంబర్ రెండో తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సంఘం రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.సంఘం ఏర్పడిన అనతి కాలంలోనే రాష్ట్రంలో తన ఉనికిని చాటుకుంది రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడానికి కృషి చేసింది కీలకమైన అంశాల మీద వివిధ రంగాల్లో పనిచేస్తున్న మన మాదిగ జాతి బిడ్డలను కదిలించింది ఒక తాటి నిధికి తెచ్చే ప్రయత్నం చేస్తున్నది అయితే జాతి ఐక్యత మరింత బలోపేతం కావడానికి మాస్ రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడానికి మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. మనం వేసిన అడుగు మొదటిదే మనం నడవాల్సిన దూరం ఎంతో ఉందన్నారు.కాబట్టి మాదిగ జాతి ఐక్యతను మరింత పెంచుకోవడానికి బలమైన శక్తిగా రూపాంతరం చెందడానికి రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడానికి డిసెంబర్ 2న రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం ఏర్పాటు నిర్వహించి సమావేశ చేయాలని భావించామన్నారు.ఈ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణ సంఘం నిర్మాణం రాష్ట్ర కమిటీలు జిల్లా కమిటీలు మండల గ్రామ కమిటీల ఏర్పాటు అనేక అంశాలపై చర్చించి ప్రజాక్షేత్రంలో సమస్యల మీద పోరాడటం జాతిని ఐక్యను చేయటం ప్రధాన ఎజెండాగా తీసుకొని భవిష్యత్ కార్యాచరణ ఏర్పాటు చేయన్నామని ఆయన అన్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఐ ఆర్ టి ఎస్ అధికారి అప్పికట్ల భరత్ భూషణ్,రిటైర్డ్ ప్రొఫెసర్ పోలె పొంగు ముత్తయ్య, బంద్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు పల్లెల వీరస్వామి, హైకోర్టు ఎక్స్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ముత్యాలమురళీధర్,ఓఎన్జిసి రిటైర్డ్ జి జి ఎం ఇమ్మడి విజయ్ పాల్ తదితరులు హాజరు కానున్నట్లు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి జాతి ఐక్యం కోరుకునే ప్రతి ఒక్కరూ హాజరై ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో మాస్ రాష్ట్ర నాయకులు జన్ను రాములు,మారపల్లి ఎల్లయ్య,మరిపట్ల మస్తాన్,మరిపట్ల భాస్కర్,చిదురాల శ్యామ్సన్, తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ బ్యాంకింగ్ సేవలపై అవగాహన సదస్సు



మొగుళ్ల పల్లి నవంబర్ 27 మేజర్ న్యూస్( సూర్య) మొగుళ్లపల్లి మండలంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మొట్లపల్లి శాఖ ఆధ్వర్యంలో వేములపల్లి, పిడిసిల్ల గ్రామంలో బుధవారం రోజున డిజిటల్ బ్యాంకింగ్ సేవలపై బ్యాంకు మేనేజర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ యు. నరసింహారావు మాట్లాడుతూ మన మొ ట్లపల్లి తెలంగాణ గ్రామీణ బ్యాంకులో పట్టా పాస్ బుక్ కలిగి ఉన్న రైతులు క్రాప్ లోన్స్ మరియు రైతు నేస్తం గోల్డ్ లోన్స్ తీసుకోవాలని అలాగే మన బ్యాంకులో డిపాజిట్ లపై అధిక వడ్డీ ఉండదని ప్రజలందరికీ మన బ్యాంకులో డిపాజిట్స్ చేసుకోవాలని ప్రజలందరూ మన బ్యాంకులో అకౌంట్ తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా గూగుల్ పే ఫోన్ పేటియం పేటియం మొదలగు ఆన్లైన్ సేవలు పై వినియోగదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు . ఈ కార్యక్రమంలో బ్యాంకు క్యాషియర్ డి. రంజిత్ కుమార్ బ్యాంకు సిబ్బంది నకిర్త అనిల్ పాల్గొన్నారు.

# బాలయేసు పాఠశాల యాజమాన్యంపై చర్యలు



### - ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం

దేవరుప్పుల నవంబర్ 27 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండల కేంద్రంలోని బాలయేసు ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవో మన్సూర్ ను కలిసి మోమొరండం ఇచ్చిన ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ దేవరుప్పుల మండల కేంద్రంలో ఉన్న బాలయేసు పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని, అదే విదంగా విద్యార్థుల తల్లిదండ్రులు దగ్గర నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, కొడకండ్ల మండలం, రతిరాం తండా గ్రామానికి చెందిన ఒక్క చిన్న బాబు బస్సు కింద పడి చనిపోయాడని, ఆ సంఘటనకు గల కారణం స్కూల్ బస్సులకి అటెండెంట్ లేకపోవడం వలన ఈ చోటు చేసుకుందని, సరియైన శిక్షణ ఉన్న డ్రైవర్లు లేరని, అనుమతికి మించి విద్యార్థులను బస్సులలో పాఠశాలకి తీసుకెళ్తున్నారని, బస్సు డ్రైవర్ లకి రోజు వారి వేతనం చెల్లించడం కూడా శ్రమ దోపిడీ చేస్తున్నారని, గతంలో జిల్లాలో స్కూల్ బస్ టైర్ కింద పడి విద్యార్థి చనిపోయిన సంఘటన చోటు చేసుకున్నప్పుడే జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రయివేట్ పాఠశాల బస్సులలో అటెండెంట్ నియమించాలని జిల్లా వ్యాప్తంగా తెలియజేశామని, అయినా ఉన్నతాధికారు తనికి చేయలేదని, బాలయేసు ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ సరైన ప్రమాణాలు పాటించలేదని, పాఠశాల బస్సులను సీజ్ చేయాలని, అదే విధంగా పాఠశాల గోడలు శిథిలావస్థలో ఉన్నాయని, కనీసం ప్లాస్టింగ్ కూడా వేయలేదని, ఆ గోడలు కూలి విద్యార్థులకి ఏదైనా ప్రమాదం జరిగితే ఎవ్వరు బాధ్యత వహిస్తరన్నారని, విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న బాలయేసు స్కూల్ యాజమాన్యం ప్రిన్సిపాల్ నీ వెంటనే అరెస్ట్ చేయాలని, ప్రతి సంవత్సరం పేదల నుండి దాదాపుగా 10 కోట్ల ఆదాయం వసూలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# ఆన్ లైన్ డాటా ఎంట్రీ వేగవంతంగా పూర్తి చేయాలి

### నిర్దేశించిన గడువులోగా సర్వే వివరాలను ఆన్లైన్ నమోదు చేయాలి

### సమగ్ర సర్వే నమోదులో వర్ధన్నపేట ప్రథమ స్థానంలో ఉంచాలి

### వర్ధన్నపేట ఎంపీడీవో వెంకటరమణ



వర్ధన్నపేట.నవంబర్27(మేజర్ న్యూస్ సూర్య)తెలంగాణ ప్రభుత్వం దృఢ సంకల్పంతో యుద్ధ ప్రాతిపదికన చేపట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) వివరాలను ఆన్లైన్లో నమోదు చేయుటకు డాటా ఎంట్రీ ఆపరేటర్లు నిర్దేశించిన గడువులోగా వేగవంతంగా పూర్తి చేయుటకు కృషి చేయాలని వర్ధన్నపేట ఎంపీడీవో వెంకటరమణ సూచించారు మండల కేంద్రంలోని డాటా ఎంట్రీ బ్లాకును సందర్శించి నమోదు వివరాలను పరిశీలించారు. ఆపరేటర్లతో మాట్లాడి పలు సందేహాలకు నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు డాటా ఎంట్రీ లో ఎలాంటి జాప్యం లేకుండా సమయస్ఫూర్తితో నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తిచేసి వర్ధన్నపేట మండలాన్ని జిల్లాలో ప్రథమ స్థానంలో నిలుపుటకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈఓ ధనలక్ష్మి ఆఫీస్ సూపర్డెంట్ జానకి సీసీ గోలి కొమురయ్య పంచాయతీ కార్యదర్శులు రామారావు దేవేందర్ పృధ్వి, రాజు వివిధ విభాగాల కంప్యూటర్ ఆపరేటర్లు సంతోష్ సురేష్ మురళి జానకి రాములు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల సంకల్ప మహా పాదయాత్రలో పాల్గొన్న వర్దన్నపేట ఉద్యమకారులు



వర్దన్నపేట.నవంబర్27(మేజర్ న్యూస్ సూర్య)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ చేపట్టిన ఉద్యమకారుల సంకల్ప మహా పాదయాత్రలో వర్దన్నపేట ఉద్యమకారులు పాల్గొన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం నుండి వేములవాడ వరకు సంకల్ప మహా పాదయాత్ర చేపట్టారు.ఈ సందర్భంగా అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్ తో కలిసి తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించి అనంతరం పాదయాత్రలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా అనేక పోరాటాలు చేసిన ఉద్యమకారులను గత ప్రభుత్వం విస్మరించిందని అన్నారు.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన విధంగా ప్రతి ఉద్యమకారుడికి 25 వేల పెన్షన్,250గజాల నివాస స్థలం,డబుల్ బెడ్ రూమ్ ఇల్లు,ఉచిత ట్రైన్ పాస్, బస్ పాస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం పట్టణ అధ్యక్షులు పులి శ్రీనివాస్,జిల్లా నాయకులు ఐత ప్రవీణ్ కుమార్,పట్టణ ప్రధాన కార్యదర్శి మాడిశెట్టి లక్ష్మణ్,ఉపాధ్యక్షులు కన్నం కుమారస్వామి, తుమ్మల రవిందర్,ఆరెల్లి నాగార్జున,విలాసారపు వెంకట్,షబ్బీర్,రమేష్, గోధుమల విక్రమ్ పాల్గొన్నారు.

## టెస్కాబ్ చైర్మన్ మార్నేనికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉద్యమకారులు,కాంగ్రెస్ నాయకులు



వర్ధన్నపేట,27నవంబర్(మేజర్ న్యూస్ సూర్య):తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవిందర్ రావు ను వర్ధన్నపేట తెలంగాణ ఉద్యమకారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిశారు. టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవిందర్ రావు జన్మదినం సందర్భంగా ఐనవోలు మండల కేంద్రంలోని మార్నేని స్వగృహంలో వర్ధన్నపేట తెలంగాణ ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తుమ్మల రవిందర్,కాంగ్రెస్ నాయకులు పులి శ్రీనివాస్, ఉద్యమ నాయకులు ఐత ప్రవీణ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు విలాసారపు వెంకట్,షబ్బీర్,గోధుమల విక్రమ్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎంఈఓ



మొగుళ్ల పల్లి నవంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య ) మొగుళ్లపల్లి ఎంపీపీస్ ప్రాధమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి కుమార స్వామి సందర్శించి మధ్యాహ్నభోజనం పరిశీలించి పిల్లలతో కలసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం పాఠశాల ఆవరణం మరియు వంటశాల పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని తగిన సూచనలు చేశారు. జడ్ పి ఎస్ ఎచ్ మొగుళ్లపల్లి పాఠశాల సందర్శించి మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంఆర్సీ లో ప్రతి బుధవారం జరిగే ఫిజియో థెరపీక్యాంప్ ని సందర్శించి పిల్లలు మరియు వారి తల్లిదండ్రులు హాజరు అయ్యే విధంగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిసిసిబి అధ్యక్షుడిని కలిసిన సహకార ఉద్యోగులు



నెక్కొండ నవంబర్ 27: తెలంగాణ కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్, జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ అధ్యక్షులు మారినేని రవీందర్ రావు ను బుధవారం సహకార ఉద్యోగులు వరంగల్ లో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు. డిసిసిబి అధ్యక్షుడిని కలిసిన వారిలో సహకార సంఘాల ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడెం సురేష్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు అలుగునూరి వెంకటయ్య కోశాధికారి ఆర్ రమణాచారి తదితరులు ఉన్నారు.

# కామినేని దంత వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత దంత శిబిరం



దేవరుప్పుల నవంబర్ 27 (మేజర్ న్యూస్ సూర్య):మంగళవారం కామినేని దంత వైద్యశాల నార్కట్ పల్లి పబ్లిక్ హెల్త్ డెంటల్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలో గ్రామ ప్రజలకు, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య ఉపాధ్యాయుల బృందం పంచాయతీ కార్యదర్శి మధుకర్ పిఆర్ఓ చంద్రశేఖర్ డాక్టర్ దీపిక డాక్టర్ గీత డాక్టర్ పూజ డాక్టర్ కీర్తన డాక్టర్ రమ్య పాల్గొన్నారు. అలాగే గ్రామ ప్రజలకు విద్యార్థులకు దంత వైద్య సమస్యల మీద అవగాహన కల్పించారు.

## గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) మండల కమిటీ ఎన్నిక



### నూతన అధ్యక్షులుగా తీగల సత్యనారాయణ గౌడ్

దేవరుప్పుల నవంబర్ 27 (మేజర్ న్యూస్ సూర్య):గోపా దేవరుప్పుల మండల శాఖ నూతన కమిటీని మంగళవారం జనగామ జిల్లా శాఖ అధ్యక్షులు మేకపోతుల ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవముగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ గోపా సభ్యత్వాలను పెంచుతూ గౌడ్ ల అభివృద్ధికి కృషి చేస్తూ గౌడ్ లకు రాజ్యాధికారం దిశగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులుగా అంబటి అంజయ్య పాల్గొనడం జరిగింది. గోపా నూతల మండల అధ్యక్షులుగా తీగల సత్యనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి బస్వ వెంకన్న గౌడ్, కోశాధికారి ఓడపల్లి కొమురయ్య గౌడ్, ఉపాధ్యక్షులు చీకటి ఎల్లేష్ గౌడ్, మేకపోతుల వెంకటేశ్వర్లు గౌడ్, కార్యదర్శులు తీగల యాదగిరి గౌడ్, బత్తిని భరత్ గౌడ్, గౌరవ సలహాదారు ఓడపల్లి రవీందర్ గౌడ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## ఎన్నికల ముందు గొల్ల కురుమలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

### -చిన్నాల కట్టమల్లు జిఎంపిఎస్ మండల అధ్యక్షులు

ఇనుగుర్తి, నవంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య): గొల్ల కురుమలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తుందని,ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం మండల అధ్యక్షులు చిన్నాల కట్టమల్లు బుధవారం ఓ ప్రకటనలో అన్నారు.జిఎంపిఎస్ ఇనుగుర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మండల తాహశీల్దార్ కార్యాలయంలో ఎదుట ఇంచార్జ్ తాహశీల్దార్ ఆకుల రవికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం ముఖ్యఅతిథిగా పాల్గొన్న చిన్నాల కట్టమల్లు మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం గొల్ల కురుమలను మోసం చేస్తుందని,ఎన్నికల ముందు బిసి డిక్లరేషన్ లో గొల్ల కురుమలకు గత ప్రభుత్వం గొర్రెలను ఇస్తానని గొల్ల కురుమలను మోసం చేసిందని వాటికి బదులుగా రెండు లక్షల రూపాయలతో గొర్రెలకు బదులుగా నగదు బదిలీ చేస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు.హామీ ఇచ్చి సంవత్సరం గడుస్తున్నప్పటికీ గొల్ల కురుమల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వానికి ఎలాంటి ముందు చూపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు.గొర్రెలకు నట్టల మందులు,వెటర్నరీ హాస్పిటల్లో సరిగ్గా మందులు సరఫరా చేయడం లేదని దానివల్ల ప్రైవేట్ వైద్యం మీద గొల్ల కురుమల ఆధార పడాల్సిన అవసరం వచ్చిందని దానివల్ల వేలాది రూపాయలు నష్టపోతున్నారని అన్నారు.50 సంవత్సరాలు నిండిన గొల్ల కురుమలకు ఐదువేల రూపాయల పింఛన్ ఇవ్వాలని,రాష్ట్రంలో ఉన్న అన్ని గొర్రెలకు



మేకలకు ప్రభుత్వమే ఉచితంగా ఇన్సూరెన్స్ చేయించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.గ్రామాలలో కుక్కల బెడద ఎక్కువైందని వాటిని ప్రభుత్వం నివారించాలని,కుక్కల దాడిలో చనిపోయిన గొర్రె కాపరుల కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని అన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని లేనియెడల గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి కూడా పడుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు చిన్నాల కట్టయ్య,మండల నాయకులు బొబ్బల ముత్తయ్య,చిరబోయిన సతీష్,నర్రా ఉమేష్,నర్రా సుధాకర్,వర్ధోలు అశోక్,కట్ల అనిల్,నామాల మహేష్ నర్ర రాజు,చిన్నాల పరశురాములు,నాయిని శ్రీను,వెలగలబోయిన కొమురయ్య పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు గడ్డి వాముల దగ్ధం



ఇనుగుర్తి, నవంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని రూప్ల తండాకి చెందిన ధారావత్ కిష్టు,ధారావత్ వెంకన్న అనే రైతుల గడ్డి వాములు బుధవారం రాత్రి ప్రమాదవశాత్తు పూర్తిగా కాలిపోయాయి.దాదాపు రెండు గంటల వరకు మంటలు ఆరిపోకపోవడంతో స్థానికులు దగ్గర్లో ఉన్న అగ్నిమాపక స్టేషన్ కు సమాచారం ఇవ్వగా అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పారు.బాధిత రైతులు తెలిపిన వివరాల ప్రకారం ఉదయం చెత్తను కాల్చడానికి నిప్పంటించగా రాత్రి వరకు అది ఆరిపోకపోవడంతో ప్రమాదవశాత్తు చిన్న నిప్పురవ్వ గడ్డివాములో పడడంతో సుమారు 500 గడ్డి మోపు కట్టలు కాలిపోయాయని వాటి విలువ సుమారు 20వేలకు పైగా ఉంటుందని,నష్టపోయిన తమకు ప్రభుత్వం ఆర్థికంగా సహాయం చేయాలని అన్నారు.ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై మురళీధర్ రాజ్ సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం సంభవించడానికి గల కారణాలను తెలుసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.